RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 231, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 29 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

శ్రీలంకను అతలాకుతలం చేస్తున్న 'దిత్వా' తుపాను భారీ వర్షాలు, వరదలకు 56 మందికి పైగా మృతి



తమిళనాడు తీరం వైపు దూసుకొస్తున్న తుపాను

శ్రీలంకకు సాయం అందించనున్న భారత

# మన సుదర్శన చక్రం.. శత్రువులను నాశనం చేస్తుంది

- ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం
- కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు
- లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు
- ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య



ఉడుపి: నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. "గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. మిగతా.. 2లో



## అమరావతిలో అంతర్జాతీయ ప్లానెటోరియం ఏర్పాటుకు ఒప్పందం

- అమరావతిలో కాస్మోస్ ప్లానెటోరియం... నిర్మల, చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం
- సీఆర్డీఏ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ మధ్య ఎంఓయూ
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి రూ.39 వేల కోట్లతో ప్రణాళికలు
- ఏపీ ప్రణాళికలను ప్రశంసించిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- రైతులకు అండగా నిలవాలని బ్యాంకులకు కీలక సూచనలు

## 'హిల్ట్'పై భారత రాష్ట్ర సమితి, భాజపాలది అసత్య ప్రచారం

ప్రభుత్వం ఏం చేసినా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం

హిల్ట్ పాలసీని చాలా పారదర్శకంగా తీసుకువచ్చాం

పవర్ గ్రిడ్‌లో భూకుంభకోణం జరుగుతోందని భారత రాష్ట్ర సమితి చేసిన ఆరోపణలనూ తీవ్రంగా ఖండించారు



హైదరాబాద్: హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్(హిల్ట్) పాలసీపై భారత రాష్ట్ర సమితి, భాజపాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. మిగతా.. 2లో

## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

థాయ్‌లాండ్‌లో వరద విలయం



సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లో అత్యధికంగా 110 మంది మృతి

36 లక్షల మంది ప్రజలు ప్రభావితం

భారీ వర్షాలతో మునిగిపోయిన హ్యాట్ యాయ్ నగరం

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్



వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

# ఈ ప్రయాణం ఇక ఎవరూ ఆపలేరు

## అమరావతిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల భవనాలకు శంకుస్థాపన

- కేంద్ర సహకారంతో అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం ధీమా
- 2028 నాటికి రాజధాని నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టం
- పోలవరం పూర్తి చేసి రాయలసీమకు సాగునీరు అందిస్తామని హామీ
- రూ.1.37 లక్షల కోట్ల పెట్టుబడితో విశాఖకు గూగుల్ రాక



అమరావతి: కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రగతి ఇక అన్‌స్టాపబుల్... ఈ ప్రయాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను మిగతా.. 2లో

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని

- గోవాలో 77 అడుగుల శ్రీరాముడి విగ్రహం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా గుర్తింపు
- 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' శిల్పి రామ్ సుతార్ రూపకల్పన
- ఉడిపిలో లక్ష కంఠ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని
- ఉడిపి సుపరిపాలన నమూనాను గుర్తు చేసుకున్న మోదీ



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం దక్షిణ గోవాలో పర్యటించి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పార్తగాలిలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఈ భారీ కంచు విగ్రహాన్ని ఆయన జాతికి అంకితం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రధాని మఠంలోని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా.. 2లో



## ఏపీ ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఆయన వెంటనే ఆమోదం తెలుపుతారు

- అమరావతి పునఃప్రారంభంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ హర్షం
- రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన
- రైతుల త్యాగాన్ని మరువొద్దని, వారికి బ్యాంకులు అండగా నిలవాలని పిలుపు
- ఏపీకి ప్రధాని మోదీ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం
- రాష్ట్రంలో ఏఐ, క్వాంటం వ్యాలీ, ఆస్ట్రో ఫిజిక్స్ ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు



## రైలుపట్టాలపై బైఠాయించిన కవిత.. అడ్డుకున్న పోలీసులు

- కామారెడ్డిలో రైలు రోకో చేపట్టిన కవిత
- కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట
- తోపులాటలో కవిత చేతికి స్వల్ప గాయం
- బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రైల్‌రోకో



## బంగాళాఖాతంలో 'దిత్వా' తుపాను.. కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన

- నైరుతి బంగాళాఖాతంలో 'దిత్వా' తుపాను ఏర్పాటు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక
- రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తగా ఉండాలని సూచన

## కర్ణాటక కాంగ్రెస్‌లో కుర్చీ ఫైట్.. సిద్ధూ, డీకే మధ్య మాటల యుద్ధం

- సోషల్ మీడియా వేదికగా సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య పోరు
- అధికార మార్పిడి ఒప్పందాన్ని గుర్తుచేస్తూ డీకే శివకుమార్ పోస్ట్
- ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తూ కౌంటర్ ఇచ్చిన సిద్ధరామయ్య



కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి వివాదం తారస్థాయికి చేరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై మరొకరు పరోక్ష విమర్శలు చేసుకుంటూ తమ విభేదాలను మిగతా.. 2లో

# ఈ ప్రయాణం ఇక ఎవరూ ఆపలేరు

మొదటి పేజి తరువాయి

రాజధాని నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభించామని, 2028 నాటికి అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో శుక్రవారం 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూ.1,334 కోట్ల వ్యయంతో 15 ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నాబార్డ్ వంటి దిగ్గజ సంస్థల రాకతో అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ శరవేగంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. ఈ సంస్థల ద్వారా ప్రత్యక్షంగా 6,556 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో, అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో నిర్మించాలని ఆయన కోరారు. రాజధాని నిర్మాణం కోసం 34 వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా చంద్రబాబు శిరస్సు వంచి నమస్కరించారు. ప్రపంచంలోనే అత్యంత స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూ సమీకరణ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని కొనియాడారు. రాజధాని పునర్నిర్మాణ పనుల కోసం కేంద్రం రూ.15 వేల కోట్లను కేటాయించిందని గుర్తుచేశారు. "దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గాడిలో పెట్టారు. వారి సహకారంతో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా, అభివృద్ధి సాధించగలమన్న విశ్వాసం మాకుంది" అని అన్నారు. అమరావతికి కేవలం ఆర్థిక సంస్థలే కాకుండా ప్రపంచస్థాయి విద్యా, వైజ్ఞానిక సంస్థలు కూడా తరలివస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. విట్, ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కోసం క్వాంటం వ్యాలీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ఆధ్వర్యంలో కాస్మోస్ ప్లానెటోరియం కూడా ఏర్పాటు కానుండటం శుభపరిణామమన్నారు. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారిని పూర్తి చేస్తామని, 7 జాతీయ రహదారులు, రైల్వే లైన్లతో అమరావతిని అనుసంధానిస్తామని చెప్పారు. అమరావతిని పూర్తిస్థాయి గ్రీన్, బ్లూ సిటీగా తీర్చిదిద్ది, భారతదేశం గర్వపడే రాజధానిగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిపైనా ఆయన కీలక ప్రకటనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు పారిపోయాయని, అయితే కూటమి ప్రభుత్వంపై భరోసాతో ఏపీకి మళ్లీ పెట్టుబడులు వస్తున్నాయని, అందులో భాగంగానే గూగుల్ సంస్థ రూ.1.37 లక్షల కోట్ల పెట్టుబడితో విశాఖకు వస్తోందని వెల్లడించారు. మరోవైపు, గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు అనుసంధానించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు పూర్వోదయ పథకం కింద ఉదారంగా నిధులు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, కేంద్ర సహకారంతో ఏపీ త్వరలోనే నిలదొక్కుకుని దేశ ప్రగతికి వెన్నెముకగా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగింది. గుజరాత్‌లోని 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' (ఐక్యతా విగ్రహం) రూపశిల్పి రామ్ సుతార్ ఈ శ్రీరాముడి విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన గోకర్ణ జీవోత్తమ్ మఠం భారతదేశంలోని పురాతన మఠాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక సేవలో ఈ మఠం పాత్ర ఎనలేనిది. ముఖ్యంగా సారస్వత బ్రాహ్మణ సమాజంలో ఈ మఠానికి విశిష్ట స్థానం ఉంది. మఠం స్థాపించి 550 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 27 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 370 ఏళ్ల క్రితం గోవాలోని కనకోనా ప్రాంతంలోని పార్తగాలి గ్రామంలో ఈ మఠ ప్రాంగణాన్ని నిర్మించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ 7,000 నుంచి 10,000 మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. గోవా పర్యటనకు ముందు, ప్రధాని మోదీ కర్ణాటకలోని ఉడిపిలో పర్యటించారు. ఉడిపి శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన 'లక్ష కంఠ గీతా పారాయణం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లక్ష మంది విద్యార్థులు, పండితులు, సన్యాసులు, సాధారణ పౌరులతో కలిసి భగవద్గీత శ్లోకాలను పఠించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గర్భగుడి ఎదుట నిర్మించిన సువర్ణ తీర్థ మంటపాన్ని ప్రారంభించారు. అలాగే, కనకదాసు శ్రీకృష్ణుడిని దర్శించుకున్న పవిత్ర కిటికీ 'కనకన కిండి'కి బంగారు కవచాన్ని (కనక కవచం) సమర్పించారు.

# థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు...

## 145 మంది మృతి

థాయ్‌లాండ్: దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రభుత్వ అధికార ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు. స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు. గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి. ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

# 'హిల్ట్'పై భారత రాష్ట్ర సమితి, భాజపాలది అసత్య ప్రచారం

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏంచేసినా వ్యతిరేకించాలనే లక్ష్యంతోనే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. హిల్ట్ పాలసీని చాలా పారదర్శకంగా తీసుకువచ్చామని, కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టంచేశారు. పవర్ గ్రిడ్‌లో భూకుంభకోణం జరుగుతోందని భారత రాష్ట్ర సమితి చేసిన ఆరోపణలనూ తీవ్రంగా ఖండించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... "ప్రతిపక్షాలకు హిల్ట్ పాలసీ అర్థంకాక అసత్య ప్రచారం చేస్తున్నాయో, ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నాయో తెలియడం లేదు. దిల్లీలో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. అలాంటి విపత్కర పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదని, నగరాన్ని స్వచ్ఛంగా మార్చేందుకు కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకి పంపాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నదే. ఇదేం ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయం కాదు. భారత రాష్ట్ర సమితి హయాంలోనూ ఈ పాలసీపై చర్చ జరిగింది. కొత్త పారిశ్రామిక విధానంతో రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుంది. ఓ పెద్ద మనిషి 'మేం వస్తే పాలసీ మారుస్తాం' అని అంటున్నారు. వారు మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదు... పాలసీ మార్చబోయేదీ లేదు. విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో రూ.50 వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేయడం దుర్మార్గం. ఇందులో రూ.50 వేల కుంభకోణం కూడా జరగలేదు. భారత రాష్ట్ర సమితి హయాంలో నిర్మించిన భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని పరికరాలను కొనుగోలు చేసి, సబ్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టును ఉపయోగించలేని పరిస్థితి నెలకొంది. అవుట్ డేటెడ్ టెక్నాలజీని వాడాల్సిన అవసరం ఏముంది? అది తెలంగాణ ప్రజలపై అనవసరంగా రుద్దిన ప్రాజెక్టు" అని ఆరోపించారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం వివాదంపై విలేకరులు ప్రశ్నించగా... స్పందించడానికి ఉత్తమ్ నిరాకరించారు. ఆర్టీసీలో యూనియన్లకు అనుమతి ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఎస్‌డబ్ల్యూయూ, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు కె.రాజిరెడ్డి, డి.గోపాల్‌లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో కుర్చీ ఫైట్.. సిద్ధూ, డీకే మధ్య మాటల యుద్ధం

మొదటి పేజి తరువాయి

తమ విభేదాలను బహిర్గతం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు ప్రారంభించింది. గురువారం డీకే శివకుమార్ ఎక్స్‌లో చేసిన ఓ పోస్ట్ ఈ వివాదానికి ఆజ్యం పోసింది. 'మాటకు ఉన్న శక్తే ప్రపంచ శక్తి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే ప్రపంచంలో అతిపెద్ద బలం' అని పేర్కొన్నారు. 2023లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు కుదిరినట్లుగా చెబుతున్న రెండున్నరేళ్ల అధికార మార్పిడి ఒప్పందాన్ని గుర్తుచేయడానికే ఈ పోస్ట్ పెట్టారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. డీకే పోస్టుకు సిద్ధరామయ్య కూడా అదే తరహాలో ఘాటుగా బదులిచ్చారు. 'ప్రజలకు మంచి చేయనప్పుడు మాటకు శక్తి ఉండదు' అని ఆయన కౌంటర్ ఇచ్చారు. తమ 'శక్తి' పథకం ద్వారా మహిళలకు 600 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు అందించామని గుర్తుచేశారు. ప్రజలు తమకు ఐదేళ్ల పూర్తికాలానికి అధికారం ఇచ్చారని, తమ మాట నినాదం కాదని, అదే తమకు ప్రపంచమని స్పష్టం చేశారు. ఈ మాటల యుద్ధంపై కర్ణాటక బీజేపీ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఇది శక్తి గురించి కాదని, కుర్చీ గురించేనని ఎద్దేవా చేసింది. అంతేకాదు డీకే శివకుమార్‌ను ట్యాగ్ చేయాలంటూ సిద్ధరామయ్యను ఉద్దేశించి పోస్ట్ చేసింది. నవంబర్ 20తో సిద్ధరామయ్య ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తిచేయడంతో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ సంక్షోభంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే ఇద్దరు నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో చర్చించాకే తుది నిర్ణయం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగిస్తే ఊరుకోబోమని వెనుకబడిన తరగతుల సమాఖ్య, శివకుమార్‌కు అన్యాయం జరిగితే సహించబోమని ఒక్కలిగ సంఘం హెచ్చరించడంతో ఈ వివాదం మరింత సంక్లిష్టంగా మారింది.

# మన సుదర్శన చక్రం.. శత్రువులను నాశనం చేస్తుంది

మొదటి పేజి తరువాయి

'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు.

భారత్ వైపు అగ్రదేశాల చూపు

"గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది" అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం.

మోదీ అర్జునుడు..

అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

# పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# స్థిరమైన విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు

హైదరాబాద్: 'తెలంగాణ.. ఈ రోజు కేవలం ఒక రాష్ట్రం మాత్రమే కాదు.. భారతదేశ భవిష్యత్తుకు ఓ ఆశాకిరణం. స్థిరమైన విధానాలు, ప్రపంచ స్థాయి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, వ్యాపార సౌలభ్యం, పటిష్ఠమైన ఆవిష్కరణల వ్యవస్థలు.. అన్నింటికీ మించి మెరుగైన జీవన నాణ్యత.. ఈ ఐదు అంశాలు తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చాయి. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 3 ట్రిలియన్ డాలర్లకు వృద్ధి చెందడమే లక్ష్యంగా.. తెలంగాణ వ్యూహాత్మక దిశగా అడుగులు వేస్తోంది' అని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రం 2047'లో 'పెట్టుబడుల ఆకర్షణ'పై రూపొందించిన ప్రధాన అధ్యాయంలో ఈ అంశాలను కీలకంగా ప్రస్తావించనుంది. ఆ వివరాలు..

## వేగంగా వృద్ధి..

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో నిలిచింది. గత దశాబ్దంతో పోల్చితే జీఎస్‌డీపీ, ఎఫ్‌డీఐ, పరిశ్రమల వృద్ధిలో ఇతర పెద్ద రాష్ట్రాలతో పోటీపడింది. 2024 ఏప్రిల్-సెప్టెంబరు మధ్య రూ.12,864 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) వచ్చాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 33 శాతం అధికం. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడమే ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు పరిశ్రమల విభాగాల వారీగా ఇలా వర్గీకరించారు. 1) పాలసీ స్థిరత్వం: తెలంగాణలో పెట్టుబడిదారులకు అత్యంత నమ్మకాన్ని ఇచ్చిన వ్యవస్థ.. పాలసీ స్థిరత్వం. తెలంగాణ విద్యుత్ వాహన విధానం ప్రపంచ కంపెనీలను ఆకర్షిస్తోంది. అమెజాన్ డేటా సెంటర్, ఫాక్స్‌కాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఇక్కడికి చేరుకోవడానికి ప్రధాన కారణం పాలసీ స్థిరత్వమే. 2) ప్రపంచస్థాయి మౌలిక వసతులు: తెలంగాణ మౌలిక వసతుల రంగం.. అత్యాధునికంగా ఎదుగుతోంది. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రీజినల్ రింగ్ రోడ్, 71 కొత్త పారిశ్రామిక పార్కులు, 200కిపైగా లాజిస్టిక్ హబ్‌లు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు.. ఇవన్నీ తెలంగాణను పెట్టుబడిదారులకు అతి ప్రియమైన గమ్యస్థానంగా మార్చాయి. టీ హబ్, ఇమేజ్ టవర్, డిజిటల్ క్లస్టర్లు, ఐటీ, క్రియేటివ్ ఇండస్ట్రీలు, కొత్త డ్రై పోర్టు, స్మార్ట్ రోడ్లు, మెట్రో విస్తరణ, మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్.. వంటివి అన్ని వర్గాల పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయి. 3) ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్: 2047 నాటికి దేశంలో అత్యంత వ్యాపార సౌలభ్య రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలనేది లక్ష్యం. ఈ మేరకు 'టీజీ ఐపాస్ 2.0' విస్తరణ, 30 రోజుల్లోపు అనుమతులు, పారదర్శక భూ కేటాయింపులు, సత్వర ప్రోత్సాహకాల చెల్లింపు, నల్గొండలో డ్రై పోర్టు నిర్మాణం వంటి చర్యలు చేపట్టనున్నారు. 25,000కు పైగా పరిశ్రమలు ఇప్పటికే ఏర్పడ్డాయి. ఆన్‌లైన్ ట్రాకింగ్, సెల్ఫ్-సర్టిఫికేషన్, రియల్ టైమ్ అప్‌డేట్లు, 2047 నాటికి ప్రతి ప్రాంతంలో స్వయం-సమృద్ధి ఇన్నోవేషన్ క్లస్టర్లు, టి హబ్ తరహా జిల్లా ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌లు వంటివి స్థానిక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి మార్గనిర్దేశంగా నిలుస్తాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, నోవార్టిస్ వంటి అంతర్జాతీయ సంస్థల జీసీసీలు హైదరాబాద్‌ను 'గ్లోబల్ టెక్ మ్యాప్'లో అగ్రస్థానంలో నిలబెట్టాయి. ప్రస్తుతం రూ.1.4 లక్షల కోట్లుగా ఉన్న ఎంఎస్‌ఎంఈ రుణాలను 2047 నాటికి రూ.5 లక్షల కోట్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. మహాలక్ష్మి వంటి పథకాలు మహిళల ఆర్థిక శక్తిని పెంచుతున్నాయి. 4) ఆవిష్కరణల కేంద్రంగా.. : జీనోమ్ వ్యాలీ, టీ హబ్, వీ హబ్‌ల ద్వారా 1.5 లక్షలకుపైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. వేల సంఖ్యలో స్టార్టప్‌లు, వందల పేటెంట్లు, అంతర్జాతీయ పరిశోధన, అభివృద్ధి సంస్థల కేంద్రాల పెరుగుదల తెలంగాణను ఇన్నోవేషన్ మ్యాప్‌లో ముందుకు తీసుకెళ్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 355ం జీసీసీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. టెక్(40%), బీఎఫ్ఎస్ఐ(25%), ఫార్మా(20%) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. విశ్వవిద్యాలయాలు - పరిశ్రమలు - ప్రభుత్వం కలయికతో ఇన్నోవేటివ్ డిజైన్ సొల్యూషన్స్‌కు మార్గం ఏర్పడింది. 5) ప్రపంచ స్థాయి నివాస యోగ్య హబ్: దేశంలోనే నివసించడానికి అత్యంత అనుకూల నగరంగా హైదరాబాద్ గుర్తింపు పొందింది. ఇక్కడి అత్యాధునిక ఆసుపత్రులు, అంతర్జాతీయ పాఠశాలలు, 24ఐ7 నీరు-విద్యుత్, సురక్షిత వాతావరణం, మెరుగైన శిక్షణ సంస్థలు, సురక్షిత నగర సంస్కృతి, కాస్మోపాలిటన్ జీవనశైలి.. ఇవన్నీ గ్లోబల్ టాలెంట్‌ను ఆకర్షిస్తున్నాయి.

## కాల పరిమితి లక్ష్యాలు

2025-30: టీజీ ఐపాస్ 2.0 ప్రారంభం, పరిశ్రమల విస్తరణ, ఇన్నోవేషన్ హబ్‌లు, జీసీసీల పెంపు, ఎస్‌హెచ్‌జీ రీపేమెంట్ డిజిటలైజేషన్, 2027 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి. 2030-40: మౌలిక వసతుల సంపూర్ణీకరణ, డిజిటల్ ప్రభుత్వం, కొత్త మెట్రో లైన్లు, జీసీసీ ఎకోసిస్టమ్ భారీగా విస్తరణ, నగరాభివృద్ధిలో డిజైన్ సూత్రాల అమలు, 2035 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల స్థాయికి ఆర్థిక వ్యవస్థ. 2040-47: ప్రపంచ టాలెంట్ ఆకర్షణ, గ్లోబల్ ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ స్థిరీకరణ, నైట్ టైమ్ ఎకానమీ, వర్క్ లైఫ్ ఇంటిగ్రేషన్‌పై దృష్టి, స్మార్ట్ అర్బన్ కారిడార్లతో మెరుగైన కనెక్టివిటీ, అత్యాధునిక నాణ్యత ప్రమాణాలతో కూడిన స్థిరమైన నగర పర్యావరణం.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం.

# శ్రీలంకలో దిత్వా తుపాను బీభత్సం... 56 మంది మృతి

శ్రీలంక: 'దిత్వా' తుపాను శ్రీలంకలో పెను విధ్వంసం సృష్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా శుక్రవారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 56కు చేరింది. ఈ తుపాను ప్రస్తుతం ఉత్తర, వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు వస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలతో శ్రీలంక అతలాకుతలమవుతోంది. దేశంలోని 25 జిల్లాలకు గాను 20 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, ద్వీపవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించామని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. సుమారు 12,000 కుటుంబాలకు చెందిన 43,000 మందికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమయ్యారు. తూర్పు తీరంలోని అంపారా, బట్టికలోవా, ట్రింకోమలీతో పాటు సెంట్రల్ ప్రావిన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన క్యాండీ, నువారా ఏలియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. అనేక ప్రాంతాలు నీట మునగడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొండ ప్రాంతాల్లో రవాణా స్తంభించిపోయింది. కార్లు నీటిలో కొట్టుకుపోవడం, ఇళ్ల పైకప్పులపైకి ఎక్కి ప్రజలు ప్రాణాలు కాపాడుకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు శుక్రవారం సెలవు ప్రకటించింది. అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి, సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎంపీలకు సూచించారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల శ్రీలంక రూపాయల (సుమారు రూ. 2.9 లక్షలు) పరిహారం ప్రకటించారు. మరోవైపు, శ్రీలంక అభ్యర్థన మేరకు సహాయక చర్యల కోసం కొలంబోలో ఉన్న ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి హెలికాప్టర్లను పంపేందుకు భారత్ అంగీకరించింది.

# అమరావతిలో అంతర్జాతీయ ప్లానెటోరియం ఏర్పాటుకు ఒప్పందం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో 'కాస్మోస్ ప్లానెటోరియం' ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రిచంద్రబాబు సమక్షంలో శుక్రవారం ఏపీ సీఆర్డీఏ, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. ఈ ఒప్పందంతో రాజధాని నగరంలో విజ్ఞాన, వినోద రంగాలకు సంబంధించిన ఓ అద్భుతమైన నిర్మాణం రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలపై ఆమె ప్రశంసలు కురిపించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పథకం కింద రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ప్రకాశంతో పాటు ఉత్తరాంధ్రలోని మరో నాలుగు జిల్లాల అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ 9 జిల్లాల్లో ఉద్యాన పంటల అభివృద్ధి, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.39 వేల కోట్ల అంచనాతో సమగ్ర ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రాంతంలో పండిన ఉద్యాన ఉత్పత్తులను ముంబై, ఢిల్లీ వంటి ఇతర రాష్ట్రాల మార్కెట్లకు తరలించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని నిర్మలా సీతారామన్ సూచించారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి పంట రైళ్ల ద్వారా ఇతర ప్రాంతాలకు ఎలా తరలివెళుతున్నాయో ఉదహరించిన ఆమె, అదే తరహాలో ఏపీ రైతులకు కూడా మద్దతు ఇవ్వాలని స్పష్టం చేశారు. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలకే పరిమితం కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ వంటి అనుబంధ పరిశ్రమలకు కూడా రుణసాయం అందించి రైతుల ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని జాతీయ బ్యాంకులకు దిశానిర్దేశం చేశారు. దేశానికి పౌష్టికాహారం అందించే రైతులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఇదే సమయంలో రాజధాని నిర్మాణానికి భూములు త్యాగం చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా బ్యాంకులపై ఉందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు.

# భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# ఏపీ ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఆయన వెంటనే ఆమోదం తెలుపుతారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభం కావడం సంతోషకరమని, ఇది ఒక యజ్ఞం లాంటిదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలో ఒక కొత్త రాజధాని నగరాన్ని నిర్మించడం సామాన్య విషయం కాదని, ఈ బృహత్కార్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో 15 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగించారు. భవిష్యత్ రాజధానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలు (పీఎస్‌యూ) తమ ప్రధాన కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఒకేచోట ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 15 బ్యాంకులు, బీమా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఎన్నటికీ మర్చిపోకూడదని, వారి ప్రయోజనాలను కాపాడటం బ్యాంకుల బాధ్యత అని గుర్తుచేశారు. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కాకుండా, రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్, ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ వంటి సౌకర్యాలు కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా రాయలసీమలోని 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల మార్కెట్లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో గత పదేళ్లలో 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకువచ్చామని, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు కూడా పెరుగుతున్నాయని నిర్మల వివరించారు. ఈ మార్పులకు అనుగుణంగా బ్యాంకులు భవిష్యత్ ఆలోచనలతో, సమీకృత ఐడియాలతో పనిచేయాలని సూచించారు. గతంలో 'మహిళా సఖి' పేరుతో మహిళలను బీమా ఏజెంట్లుగా మార్చే కార్యక్రమం అద్భుత ఫలితాలు ఇచ్చిందని గుర్తుచేశారు. విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా అండగా నిలవాలని ప్రధాని మోదీ ఎప్పుడూ చెబుతుంటారని, ఏపీ ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఆయన తక్షణమే ఆమోదం తెలుపుతారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేవలం ఐటీ మాత్రమే కాకుండా, ఆస్ట్రో ఫిజిక్స్ వంటి రంగాల్లోనూ ఏపీని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇందులో భాగంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఆచార్య నాగార్జునుడు వంటి గొప్ప శాస్త్రవేత్తలు నడయాడిన ఈ గడ్డపై, అమరావతిలో ఒక కాస్మోస్ ప్లానెటోరియం నిర్మిస్తుండడం హర్షణీయమని అన్నారు. రానున్న ఏడాదిన్నర కాలంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరంగా రూపుదిద్దుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రేర్ ఎర్త్ మినరల్స్‌పై కీలక నిర్ణయం తీసుకుందని, ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కూడా ఏపీ కృషి చేయాలని నిర్మలా సీతారామన్ కోరారు.

# రైలుపట్టాలపై బైఠాయించిన కవిత.. అడ్డుకున్న పోలీసులు

కామారెడ్డి: కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. అంతకుముందు కామారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరం ద్వారా కామారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరాకూ నీళ్లు రాలేదని విమర్శించారు. ప్యాకేజీ 21, 22 ద్వారా డబ్బులన్నీ కాంట్రాక్టర్లకే పోయాయన్నారు. ప్రజలకు మేలు జరగలేదని చెప్పారు. ఈ విషయం చెబితే భారత రాష్ట్ర సమితి వాళ్లు తన మీద నోరు వేసుకొని పడిపోతారని దుయ్యబట్టారు. తనపై కుట్ర చేసి కుటుంబం నుంచి దూరం చేశారన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో మొదటి ద్రోహి భాజపా, రెండో ద్రోహి కాంగ్రెస్ అని మండిపడ్డారు.

# బంగాళాఖాతంలో 'దిత్వా' తుపాను.. కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల ప్రతిస్పందన సంస్థ హెచ్చరించింది. కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో శని, ఆదివారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రస్తుతం ఈ తుపాను శ్రీలంక తీరానికి సమీపంలో, ట్రింకోమలీకి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పుదుచ్చేరికి 480 కి.మీ, చెన్నైకి 580 కి.మీ దూరంలో ఉన్న ఈ తుపాను, గడిచిన ఆరు గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో నెమ్మదిగా కదులుతోంది. ఆదివారం నాటికి ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాల సమీపానికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో విపత్తుల ప్రతిస్పందన సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక సూచనలు జారీ చేశారు. తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అందువల్ల మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, రైతులు కూడా తమ వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## అసాధారణ మేధాసంపన్నులు సర్దార్ వల్లభాయ్ పటేల్

ఇల్లందు, నేటి శుభోదయ ::: భారత చరిత్రలో అసాధారణ మేధా సంపన్నులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ ' భారత దేశ ఉక్కుమనిషి ' ( ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా ) గా ప్రసిద్ధి చెందారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు లోని ' విజ్ఞాన్ ' విద్యాసంస్థ శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశం లో సూర్యనారాయణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అచంచలమైన శక్తియుక్తులు, నాయకత్వానికి నిలువెత్తు రూపమని పేర్కొంటూ భారత జాతీయ కాంగ్రెస్ లో పటేల్ ప్రమేయం 1917 లో ప్రారంభం అయిందని, మహాత్మాగాంధీకి మిత్రుడయ్యారని అన్నారు. 1918 ఖేడా సత్యాగ్రహ%శీ%, 1928 బార్డోలి సత్యాగ్రహ%శీ% వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించినందున ఆయనకు సర్దార్ అనే బిరుదు లభించిందని తెలిపారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించడం జాతీయ నాయకుడుగా తన స్థానాన్ని పటిష్టం చేసిందని అన్నారు. స్వతంత్రం తదుపరి అసాధారణ దౌత్యనైపుణ్యాలు ప్రదర్శించి 560 కి పైగా సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయటం లో కీలకపాత్ర పోషించారని, గుజరాత్ లోని నాడియాడ్ లో 1875 లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పటేల్ ఉన్నతవిద్యకై ఇంగ్లాండ్ వెళ్లి న్యాయశాస్త్రం అభ్యసించారని 1913 లో దేశానికి తిరిగివచ్చి తదనంతర%శీ% జాతీయఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భారతదేశపు మొదటి ఉపప్రధాని గా, హెూ%శీ%మంత్రి గా మొక్కవోని ధృడదీక్ష, ఉక్కు సంకల్పం తో జాతీయ ఐక్యత ప్రాదేశిక సమగ్రత కై కృషి చేసి దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయం సొంతం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ ప్రజా హృదయాల్లో చిరస్థాయి గా, చిరయశస్విగా నిలిచిపోయిన దిగ్గజం గా పేర్కొంటూ ఆయన ఆశయాలసాధన కై మనమంతా పాటుపడాలని కోరారు.

## అంతర్జాతీయ అంతర్జాల కథా సదస్సుకు పోతురాజుకు ఆహ్వానం



సత్తుపల్లి , నేటి శుభోదయ ::: ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన జరిగే అంతర్జాతీయ అంతర్జాల బాల సాహిత్య భేరీలోపాల్గొనడానికి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజుకు ఆహ్వానం అందింది.తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ శతాధిక బాల రచయితల సమ్మేళనాన్ని ఈనెల ముప్పైన 'బాల సాహిత్య భేరీ'పేరుతో నిర్వహిస్తున్నది.అంతర్జాల వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా బాల సాహితీవేత్తలు పాల్గొంటున్నారు.సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుచున్న పోతురాజు ఆరోజున జరిగే బాల సాహిత్య భేరీలో ప్రథమంగా కథల విభాగాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనే రచయితలు ఇరవై ఆరుగురు తాము రాసిన కథలలో ఒక దానిని చదివి వినిపిస్తారు.ఆవుల పోతురాజు తాను రచించిన'నాన్నే నా హీరో' పుస్తకం నుండి ఒక కథను చదివి వినిపిస్తారు. ఈ మేరకు తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి,నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర,సమన్వయ కర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ నుండి పోతురాజుకు ఆహ్వానం అందింది. అరుదైన ఈ అవకాశాన్ని దక్కించుకున్న పోతురాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు,తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలను మర్యాద పూర్వకంగా కలిసిన

### - నూతి సత్యనారాయణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనగా నియమితులైన నూతి సత్యనారాయణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు అభినందనలు తెలిపారు. నూతి ఖమ్మం జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్లి పిసిసి అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , ఖమ్మం జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## భారతీయుల్లో దేశభక్తిని నింపిన గేయం 'వందేమాతరం'..

### సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొన్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో 'వందేమాతరం' గేయం దేశభక్తిని నింపిందని ఎమ్మెల్యే అన్నారు.భారత జాతీయ గేయం వందేమాతరం150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని కంటేశ్వర్ డివిజన్లోని "వివేకానంద హై స్కూల్ "లో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులతో కలిసి"వందే మాతరం" గేయం సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.బంకించంద్ర చటర్జీ జ్ఞాపకార్థం,యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతరం150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.వందేమాతర గేయం స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవాకారులు పోరాటంచేశారని పేర్కొన్నారు.పాఠశాలలోని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఎంఈఓ సాయిరెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్,బిజెపి కంటేశ్వర్ మండల్ ప్రెసిడెంట్ ఆనంద్ రావు,మేకల సాయి ప్రవీణ్,మఠం పవన్,ముండాడ పవన్,బీజేపీ మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ

### సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తదే కాళీచరణ్ సుదామ రావు
### ఎం.సి.సి. ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి
### ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
### ఎన్నికల ప్రచార ప్రక్రియను రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలి
### పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధ నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తదే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తదే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు జరగడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ జరగాలని స్పష్టం చేశారు. ఎం.సి.సి. నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి., ఎస్.ఎస్.టి. ఏర్పాటు, ఫిర్యాదుల నమోదు టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మెటీరియల్ మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను సంబంధిత నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు డిఆర్ఓ ఆధ్వర్యంలో వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. నామినేషన్లు ముగిసి అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారంను తహసిల్దార్, ఆర్డిఓ రెగ్యులర్ గా




మానిటరింగ్ చేయాలని, కులాలు, మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి నుంచి ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు వ్యయం వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని, ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, డిఈఓ చైతన్య జైని, సిపిఓ శ్రీనివాస్, ఆర్టీఓ వెంకట రమణ, డిసిఓ గంగాధర్, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, డిప్యూటీ సిఈఓ నాగ పద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఈడిఎం. దుర్గాప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాం

### -ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
### అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంతో రైతుల కుటుంబాల్లో సంతోషం
### ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు 20,000
### "రైతన్నా..మీకోసం" కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్




ఏలూరు, నేటి శుభోదయ ::: రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా మీకోసం" పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గం చొదిమెళ్ల




గ్రామంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి పర్యటించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖలను ఎంపీ రైతులకు అందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 120 కోట్లకు పైగా లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లోనే సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేసి రికార్డు సృష్టించమన్నారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలో రైతులకు ఏ సమస్య



వచ్చినా పరిష్కరించేందుకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించే "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో పాల్గొనటం, రైతులను ప్రత్యక్షంగా మాట్లాడటం సంతోషం కలిగిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు చేయవలసిందిగా ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘాల నేతలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు గుత్తా

### రాధాకృష్ణ మృతి
### నివాళులు అర్పించిన పోతినేని సుదర్శన్ రావు



వైరా, నేటి శుభోదయ ::: వైరా పట్టణానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ గుత్తా రాధాకృష్ణ (72) అనారోగ్యంతో మృతి చెందారు. రాధాకృష్ణ ఆర్టీసీ కండక్టర్ ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినారు. ఆర్టీసీ కార్మిక యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి ఉద్యోగులు, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. సిఐటియూ వైరా పట్టణ అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై దృష్టి సారించారు. ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నా వైరా స్టడీ సర్కిల్ కు రెగ్యులర్ గా హాజరవుతూ నిరంతరం అధ్యయనం చేసేవారు. ఆరోగ్యం సహకరించకపోయినా గుత్తా రాధాకృష్ణ పార్టీ పట్ల పూర్తి బాధ్యతతో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం తుది శ్వాస విడిచే వరకు అవిశ్రాంతంగా కృషి చేశారు. నవంబర్ 25వ తేదీ మంగళవారం మృతి చెందిన గుత్తా రాధాకృష్ణకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నా కుమారుడి రాక కోసం భౌతికకాయాన్ని ఖమ్మం మమత హాస్పిటల్ లో



భద్రపరిచారు. శుక్రవారం అమెరికా నుంచి రాధాకృష్ణ కుమారుడు రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అమరజీవి కామ్రేడ్ గుత్తా రాధాకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వీరితోపాటు నవతెలంగాణ మెఫిసీయల్ ఇంచార్జీ గుత్తా వేణు మాధవ్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, షేక్ జమాల్ సాహెబ్, మల్లెంపాటి ప్రసాదరావు, మచ్చా కృష్ణమూర్తి, పైడిపల్లి సాంబశివరావు బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, కురుగుంట్ల శ్రీనివాసరావు, దేవబత్తిని నరసింహారావు, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, బండారు రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి రామారావు, అట్లూరి శ్రీనివాసరావు, సంక్రాంతి భాస్కరరావు, బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సెంటర్ ను అదనపు డిసిపి (లా అండ్ అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. రఘునాధపాలెం, కోయచిలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన : ఏసీపీ రూరల్



ముదిగొండ, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసులకు సహకరించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ముదిగొండ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.



## టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు.టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు.అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే,వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు.



అభ్యంతరాలు,ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను https://play. google.com/store/apps/details?id=com.cgg.gov.in.te_poll_telugu లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## మంథనిలో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు కు చర్యలు

### యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు పటిష్ట చర్యలు

### ప్రతి కళాశాల నుంచి 50 మంది అభ్యర్థులు జాబ్ మేళా కు హాజరు కావాలి

### జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



మంథని / పెద్దపల్లి, నవంబర్-28, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణ పై వివిధ కళాశాలల యాజమాన్యులు,సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....నిరుద్యోగ యువతీ ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జాబ్ మేళా (ప్లేస్ మెంట్ డ్రైవ్) నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ కంపెనీలు హాజర వుతాయని, షెడ్యూల్ ఖరారు కాగానే కళాశాలలకు సమాచారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులలో యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, వీటి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. టాస్క్ అందించే వివిధ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మంథని లో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కంపెనీలు మన జిల్లాకు ఉపాధి కల్పించేందుకు వస్తాయని, దానికి అనుగుణంగా మన విద్యార్థులను తన అర్థం చేసుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలో ఉన్న ట్రైనింగ్ - ప్లేస్ మెంట్ సెల్ విభాగం సిబ్బంది జాబ్ మేళా విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని ప్రతి కళాశాల నుంచి డిగ్రీ పట్టా తీసుకున్న పూర్వపు విద్యార్థులు , ఫైనల్ ఇయర్ చదువుతున్న కనీసం 50 మంది జాబ్ మేళా కు హాజరు కావాలని, ప్రతి కళాశాల నుంచి ఒక కో ఆర్డినేటర్ ను నియమించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగం పొందేందుకు కొంతమంది అభ్యర్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రుసుమును సైతం జిల్లా యంత్రాంగం చెల్లించిందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటం చాలా ముఖ్యమని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాలలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజల మద్దతు

### అది చూసి ఓర్వలేక ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు

### రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): శుక్రవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి భీమ్గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటి నుండి స్థానిక శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తమకు గ్రామాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు లేకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చీరాల పంపిణీ,వడ్డీ లేని రుణాలు ఇస్తున్న సందర్భంలో ఇప్పటికే అయోమయంలో ఉన్న ప్రశాంత్ రెడ్డి అవి కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని అబద్దపు మాటలు మాట్లాడుతున్నారని,గతంలో మంత్రిగా చేసిన ప్రశాంత్ రెడ్డికి ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నాడని మానాల మోహన్ రెడ్డి అన్నారు.గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఏ రోజు కూడా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలకు వడ్డీ మాఫీ చేయలేదని,మాఫీ చేయాలనే ఆలోచన కూడా వారికి రాలేదని,కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి కోటి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుంటే కేవలం ఎన్నికల కోసమే ఇస్తున్నారని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని,గత మూడు నెలల క్రితం కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని అప్పుడు ఎన్నికలు లేవని,మేము ఎప్పుడు ఇస్తున్నాము కాదు మీరు 9 సంవత్సరాలలో ఎందుకు రుణాలు మాఫీ చేయలేదు ఒక్కసారి ఆత్మ శుద్ధి చేసుకోవాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను ఆడపడుచులు గ్రామాల్లో కట్టుకొని మురిసిపోతున్నారని కానీ గతంలో టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లోపంతో ఇవ్వడం ద్వారా రోడ్ల పైన కాలబెట్టిన సందర్భాలు ఉన్నాయని రైతులు తమ పోలాలకు పిట్టల కాపాలకు వాడిన సందర్భాలు ఉన్నాయని,ఏ రోజు కూడా టిఆర్ఎస్ సమయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు బతుకమ్మ రోజు కట్టుకోలేదని,అంత నాణ్యత లోపంతో టీఆర్ఎస్ చీరలు పంపిణీ చేయడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనను ఓర్వలేకనే ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు.రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న ప్రజా పాలన ద్వారా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే అవకాశాలు ఉన్నాయని గ్రహించిన ప్రశాంత్ రెడ్డి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు.ప్రశాంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడడం మానుకోకపోతే కచ్చితంగా స్థానిక సంస్థల్లో ప్రజలు ప్రశాంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరుగుతుంది.బాల్కొండలో ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్లో కేటీఆర్ అధికారం పోవడంతో మతిస్థిమితం కోల్పోయి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.జిల్లా ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధిని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను అధిక మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భీంగల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,గోపాల్ నాయక్,అన్వేష్,వక మహేష్,దొంకంటి రాజేష్,నాగభూషణం,శ్యామ్ రాజ్,సాయిబాబా, నవీన్,పల్లికొండ అశోక్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న హైద్రాబాద్ లో మహా ధర్నా

### పుష్కర కాలంగా పరిష్కారం కాని జర్నలిస్టుల సమస్యలు

### మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావాలి

### ప్రెస్ మీట్ లో టీ యు డబ్ల్యూ జె (ఐ జె యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోల రాంనారాయణ,

### పాల్గొన్న జిల్లా, రాష్ట్ర నాయకులు, జర్నలిస్టులు





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా జర్నలిస్ట్ ల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం పై నిరసన వ్యక్తం చేస్తూ డిసెంబర్ 3న హైద్రాబాద్ లోని మసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోల రామ్ నారాయణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మైస పాపారావు, మాజీ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పుష్కర కాలంగా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్య ల పరిష్కారంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని రామ్ నారాయణ ఆరోపించారు. మాటలకే పరిమితం అయ్యాయని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ల సమస్య లను వెంటనే పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అవుతున్నా మాటలతో కాలం గడుపుతూ జర్నలిస్టుల సమస్యలును పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న గాని, సమాచార శాఖ మంత్రి కూడా జిల్లాకు చెందిన వారు ఉన్నా గాని, జర్నలిస్ ల సమస్యలు పరిష్కారం విషయంలో మాటలకే పరిమితం అయ్యారని వాపోయారు. జర్నలిస్టు ల సమస్య లైన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు, హెల్త్ కార్డుల పంపిణి, ఇంటి స్థలాలు కేటాయింపు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో జర్నలిస్ట్ లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా ధర్నా పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భూపాల్, మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరు వేణుగోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, మేడి రమేష్, కెమెరా జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఆలస్యం అప్పారావు, ఫోటో జర్నలిస్టుల అధ్యక్షుడు కమటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఉద్యమ పోరాటం, తరతరాలకి స్ఫూర్తి : మాజీ ఎంపీ నామ

### ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం - దీక్ష దివస్ : మాజీ ఎంపీ నామ

### తెలంగాణ ఆవిర్భావానికి స్ఫూర్తి మూలం - కేసీఆర్ దీక్ష దివస్ : మాజీ ఎంపీ నామ

### తెలంగాణ బిల్లు కు తొలి ఓటు వేసే అదృష్టం నాకు దక్కింది : మాజీ ఎంపీ నామ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ ఉద్యమం ఈ తరం మాత్రమే కాదు, రాబోయే తరాలు కూడా స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని, ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం దీక్ష దివస్ అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో 29 నవంబర్ కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్, రాష్ట్ర ప్రజల కలల్ని నిజం చేసిన ప్రజా పోరాట దినంగా నిలిచిపోయిందన్నారు. దశాబ్దాలుగా అందని తెలంగాణ స్వప్నానికి కేసీఆర్ చూపిన అహింసాయుత పోరాట మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. నిరాహార దీక్షతో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటాన్ని ముందుకు నడిపారనే విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్లు నాడు పోరాడిన తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవ జీవనం అన్నీ ఉద్యమ ఫలితమేనని ఆయన అన్నారు. నేడు తెలంగాణను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని, గతంలో ఎలా పోరాడామో నేడు కూడా అదే స్ఫూర్తి కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుని, ప్రజల మధ్యకు వెళ్లి దీక్ష ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కేసీఆర్ స్ఫూర్తి, కేటీఆర్ నాయకత్వం, ఉద్యమ నాయకులు శ్రమ ఇవన్నీ కలిసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాయని నామ విశ్వాసం వ్యక్తం చేశారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా ఆ బిల్లు పై తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

### - సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

### ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి

### ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి

### పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సెల్, మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళి, రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు లో పిన్నెల్లి సోదరులకు ఎదురు దెబ్బ



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 28(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు. "హత్య వెనుక పిటిషనర్ల కుట్ర, ప్రోద్బలం ఉన్నాయి. నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారు. హత్యలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. ఇందుకు సాంకేతిక, ఫోన్‌కాల్ రికార్డు ఆధారాలున్నాయి. సర్పంచ్ పదవికి పోటీచేస్తే తాము మద్దతిస్తామని మొదటి నిందితుడికి పిటిషనర్లు హామీ ఇచ్చారు. వాస్తవాలను వెలికితీయాలంటే వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(ఏ6), ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి(ఏ7)ని కస్టడీలోకి తీసుకొని విచారించాలి. వారు ఆర్థికంగా, రాజకీయంగా బలవంతులు. బెయిలిస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారు. వారి ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలి" అని కోరారు. ఆగస్టు 21న జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ప్రకటించారు. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## తృప్తిగా రుచికరంగా మధ్యాహ్న భోజనం



పులిచెర్ల, నవంబర్ 28,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కావేటి గారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు తృప్తిగా, రుచికరంగా మధ్యాహ్నం భోజనం అందుతున్నది ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. విద్యార్థులు కూడా మధ్యాహ్నం భోజనం ఎంతో బాగా ఉండడంతో సంతృప్తిగా భోజనం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు%ఎ%హెచ్ఎం లోకనాథ్ రెడ్డి సూచనలు సమన్వయంతో ప్రభుత్వ ఆశయం నెరవేరుతున్నది. మధ్యాహ్నం భోజన పథకం చక్కగా అమలు అవుతూ ఉండడంతో తల్లిదండ్రులు కూడా సంతోషపడుతున్నారు.

## కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ లోకి భారీ చేరికలు

### డాక్టర్ మెతుకు ఆనంద్









నేటి శుభోదయ వికారాబాద్ 28(నవంబర్): వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బాలమణి, భాగ్యమ్మ, గొల్ల లక్ష్మి, వీరమణి, శ్రీవాణి, శ్రీలత, గొల్ల పాపయ్య, గొల్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల బీరయ్య, తూర్పు రవీందర్, జె. గోపాల్, తూర్పు పాపయ్య, జి.మల్లేశం, పి. శ్రీనివాస్, జి.రాజు మరియు జి. నరేష్ లు కాంగ్రెస్ పార్టీని వీడి... వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్ గారు వారికి గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్బంగా ఆ మహనీయునికి ఘన నివాళి: డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 28(నవంబర్): ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో... భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు.

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ఓజి 46 పై హైకోర్టులో విచారణ



నేటి శుభోదయ 28(నవంబర్): ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమన్న ధర్మాసనం సబ్ కేటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలను రద్దు చేయాలని కోరుకుంటున్నారా అంటూ పిటిషనర్ కు కోర్టు ప్రశ్న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదన్న ఎలక్షన్ కమిషన్ అడ్వకేట్ 42% రిజర్వేషన్ ఓజి విచారణ సమయంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించమని మేమే చెప్పాం కదా అని వెల్లడి.

## కోరుకొండలో అట్టహాసంగా కంబాల శ్రీనివాసరావు 'రామసేన' కార్యాలయం ప్రారంభం..!

### అధిష్టానం ఆదేశిస్తే పార్టీ కార్యాలయంగా మారుస్తా.. అవసరమైన చోట మరిన్ని కార్యాలయాలు ఏర్పాటు.. ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితోనే బిజేపీలో చేరా.. సేవలు మరింత విస్తరిస్తాం – రామసేన అధ్యక్షుడు 'కంబాల'

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రధాన రహదారిలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన కార్యాలయాన్ని అపర దాన కర్ణుడు, 'రామసేన' అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం



రాత్రి ప్రారంభించారు. బాణాసంచా కాల్పులతో, వేద పండితులు మర్ల సీతారామశాస్త్రి మంత్రోచ్ఛరణతో, 'జై శ్రీరామ్.. జై శ్రీరామ్.. నినాదాలతో కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ద్వారా చేస్తున్న సేవలు మరింత విస్తరించడం కోసం ప్రాంతీయంగా కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. తాను గోకవరంలో ఉంటూ



సేవలు అందించడం కారణంగా ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయంతో మరిన్ని చోట్ల ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు






చేస్తున్నట్లు వెల్లడించారు. బిజెపి అధిష్టానం ఆదేశిస్తే పార్టీ కార్యాలయాలుగా మార్చడానికి తనకు ఏ విధమైన అభ్యంతరం లేదన్నారు. ఈప్రాంతంలో ఉన్న బిజెపి ప్రముఖులు, నాయకులతో కలిసి పనిచేయటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. రామసేన ద్వారా అందించే సేవా కార్యక్రమాల కోసం గోకవరం వరకు రావలసిన అవసరం లేదని కోరుకొండలో ఈ కార్యాలయం నుండి సేవలు విస్తరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని, అలాగే రంపచోడవరంలో, రాజానగరం, సీతానగరం, శ్రీరంగపట్నంలో అలా అవసరమైన అన్నిచోట్ల కార్యాలయాలు ప్రారంభిస్తామని



తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ హిందువుల పార్టీ కాదని, భారతీయుల పార్టీ అన్నారు. నరేంద్ర మోడీ, యోగి ఆదిత్యనాథ్ అంటే తనకు ఎంతో ఇష్టమని వారి స్ఫూర్తితోనే బిజెపిలో చేరడం జరిగిందన్నారు. సామాన్య కార్యకర్తగ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. పోలీసులు చట్టాన్ని అమలు పరచడంతో పాటు ధర్మాన్ని గౌరవిస్తున్నారు. ఈప్రాంత ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం ఇక్కడున్న బిజెపి నాయ కులతో కలిసి పనిచేయడం, రామసేన ద్వారా సేవలందించడం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించడం కోసం ఈకార్యాలయం ఉపయోగప డుతుందన్నారు. రామసేన కార్యాలయం ప్రారంభించేందుకు వచ్చిన కంబాల శ్రీనివాసరావుకు భారీ సంఖ్యలో అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా కోరు కొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు కూటమి నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో 'రామసేన' నాయకులు వర్షాల ప్రసాద్, నాగ రమేష్ శ్రీమతి వీరాంజలి, కటకం చలం, పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, ఉంగరాలు మణిరత్నం నాయుడు, నీరుకొండ బాబ్జి, మాతా సీతారాముడు, జాజుల నరసింహమూర్తి, పలకంశెట్టి, చింతల దేవీ కన్నారావు, తగరంపూడి గణ పతి, దాసరి ధర్మరాజు, పలువురు రామసేన నా యకులు, బిజెపి నాయకులు, 'కంబాల' అభిమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 28(నేటి శుభోదయ): స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 28. 11. 2025 శుక్రవారం ఉదయం 9 గంటలకు మాచర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రధానం చేసినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు . రామకృష్ణ మఠం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి సౌజన్యంతో నిర్వహించిన జాగృతి పోటీలలో గెలుపు పొందిన విజేతలకు శ్రీరామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మరియు పాఠశాల హెచ్ఎం ఉషారాణి బహుమతులు ప్రధానం చేశారు .ఈ సందర్భంగా అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి స్కూలుకి ,ప్రతి కాలేజీకి వెళ్లి స్వామి వివేకానంద సాహిత్యం అందజేసి వారికి పరీక్షలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలను, ముఖ్యంగా స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని ఆయన కలలుగా ఉన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని ఈ సందర్భంగా గోవింద రెడ్డి పిలుపునిచ్చారు .పాఠశాల హెచ్ఎం ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణ, దేశభక్తి, త్యాగం, సేవ అలవర్చుకొని మంచి నడవడికతో స్వామి వివేకానంద భావాలను అలవర్చుకొని మహానుభావులు కలలు కన్నా భారతదేశాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారూ. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రత్నం, బాలనాగమ్మ, అయోష, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి






మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 28(నేటి శుభోదయ): అణగారిన కులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు, పేద వర్గాలు ,మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు శుక్రవారం పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమానత్వం కోసం సమాజంలోని అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించడం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, అన్యాయాలు దూకుడు విధానాలపై ఉద్యమించిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన పూణేలో మహిళల చదువు కోసం 1948లో మొట్టమొదటి పాఠశాల స్థాపించారు అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈరోజు మహిళలు విద్యానభ్యసించుచున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పుణ్యమయాని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు ,మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే టికెట్లు ఇవ్వండి




నేటి శుభోదయ28 (నవంబర్) కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే టికెట్లు ఇవ్వండి 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకున్నా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే టికెట్లు ఇవ్వండి.. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారు తన వ్యక్తిగత అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్పష్ట తెలియ చేశారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి టికెట్లు ఇస్తే పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం మాత్రమే పనిచేస్తారు అదే అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి టికెట్లు ఇస్తే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్తారు ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అని చూసి ఎన్నికల ముందు ఆ పార్టీలో జాయిన్ అవుతూ ఉంటారు అలాంటి వాళ్ళకి టికెట్లు ఇస్తే మళ్లీ ఈ జండా కిందపడేసి వేరే పార్టీ జండాను ఎత్తుకుంటారు అవసరాలకోసం పార్టీలు మారేవారికి అవకాశాలు ఇవ్వకండి....

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, నవంబర్ 28,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవలంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళారతి గావించారు ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బాపట్ల లో జేబీఎస్ జిమ్ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు




బాపట్ల ప్రతినిధి నవంబర్ 28 (నేటి శుభోదయ): ప్రతి ఒక్కరు వ్యాయామం చేయటం వలన ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని జె. బి.ఎస్ జిమ్ నిర్వాహకులు బాజీ,సాయిదాబి అన్నారు. బాపట్ల లో జేబీఎస్ జిమ్ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన షేక్ మన్సూర్ సాధించగా, రెండవ బహుమతి చీరాల సెంటెన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కామరాజు గడ్డ ,చరణ్ సాయి సాధించారు. ఈ సందర్భంగా విజేతలైన బిల్డర్స్ను పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలగా నజీర్, జిమ్ ట్రైని రాము తదితరులు పాల్గొన్నారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్..




## తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..

నేటి శుభోదయ 28(నవంబర్):తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్! ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది!

# స్థానిక సర్పంచ్ ఎన్నికల గురుంచి మండలం స్థాయి బీజేపీ సమావేశం బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది



నేటి శుభోదయ వికారాబాద్ 28(నవంబర్): ఇట్టి సమావేశానికి చేవెళ్ల , నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఏం ఎల్ ఏ కె.ఎస్ రత్నం గారునియోజకవర్గం జాయింట్ కన్వీనర్ రమేష్ గారు బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు ఎస్. చంద్రకాంత్ గారు ప్రధాన కార్యదర్శులు పి. ప్రభాకర్ రెడ్డి గారు పి. శ్రీధర్ గారు ఉప అధ్యక్షులు మహేందర్ రెడ్డి గారు రత్నం గారు కార్యదర్శి ఏం. రవి గారు సీనియర్ నాయకులు నర్సిములు గారు రాములు గారు మల్లేశం గారు నర్సింహా చారి గారుశేఖర్ గారు అనిల్ గారు అనురాగ్ రెడ్డి గారు లక్ష్మణ్ గారు మానయ గారు ఎలక్షన్ లో పోటీ చేసే సర్పంచ్ కాండిడేట్స్ , మండల జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కే ఎస్ రత్నం గారు మాట్లాడుతూ మండలం లో బీజేపీ అత్యధికముగా సర్పంచ్ స్థానాలు గెలుస్తుంది అని చెప్పారు. మరియు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ని నమ్మొద్దు అని చెప్పారు.. మండలం లో ఉన్న అన్ని సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ కి బీజేపీ తరుపున కాండిడేట్స్ ని నెలబెట్టి గెలిపించుకునే బాధ్యత నాది అని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇవ్వడం జరిగింది

# గచ్చిబౌలి డివిజన్ కేశవనగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్..

## పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు శుక్ర వారంరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,స్థానిక నేతలు,కార్యకర్తలు తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం,రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేయించడం,చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు.రోడ్లు,నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,చెత్తను వర్గీకరించి ఇవ్వాలని,ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్,నగేష్, హనుమంతు, రాజు, శ్రీను,యాదయ్య, గోవింద్, వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, బాబు, కుమార్, విజయ్, యాదయ్య, దేవరాజ్,కరుణాకర్,గణేష్,జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్,కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెకుముఖి పోటీలకు మంథని విద్యార్థులు ఎంపిక




మంథని, నవంబర్ -28, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి చెకుముఖి టాలెంట్ పరీక్షకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జే. సురేష్ కుమార్ పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థి ఎం.సాయి, 9వ తరగతి విద్యార్థి ఎం. చరణ్, 8వ తరగతి జీ. అభిరామ్ లు ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన పాఠశాలను ఉన్నత స్థితికి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గురించి విశదీకరించి మాట్లాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రకే కాకుండా భారత దేశంలో కూడా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరికీ విద్య నేర్చుకోవాలని విద్యతో జ్ఞానం వస్తుందని ప్రపంచ జ్ఞానం సంపాదించిన తర్వాత జీవితమే మార్పు మారిపోతుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది., అగ్రవర్ణ జాతులవారు శూద్రజాతిని విద్యకు దూరంగా ఉంచడమే కాకుండా ఎన్నో అన్యాయాలు చేయడం మహాత్మ ..తన స్నేహితుని పెళ్లిలో పాల్గొన్నందుకు అగ్రవర్ణాల వాళ్ళు బయటికి తోసేయ్యటం ఆ అవమానం భరించలేక నిమ్న జాతులైన పేద వర్గాలకు విద్య అత్యవసరమని, భావించి ,మహిళలకు కూడా విద్య అవసరమని విద్య తోనే అన్ని విధాల న్యాయం జరుగుతుందని తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి సమాజానికి మేలు చేయాలని అదే రకంగా స్త్రీలకు కూడా విద్య అవసరం కాబట్టి పురుషులు స్త్రీలకు విద్య నేర్పడం భావ్యం కాదేమో అని భార్యకు ప్రోత్సహించి సావిత్రి పూలే ద్వారా స్త్రీలకు కూడా విద్యాబోధన చేయడం జరిగింది హరిజనవాడల్లో ఎస్సీ లకు విద్యా బోధన చేయటానికి స్త్రీలకు సావిత్రిబాయి పూలే పురుషులకు మహాత్మా పూలే విద్య బోధన చేయడం గొప్ప విశేషమైన సందర్భం ఆ కాలంలో. విద్యకు నోచుకోని జనాలను ప్రోత్సహిస్తూ విద్య నేర్పించడం జరిగింది మహాత్మ పూలే సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలకు గురి అయి కూడా పట్టువిడ విడవకుండా పేద వర్గాలకు విద్య బోధించడం స్త్రీలకు పాఠశాలలు పేదలకు అనేక పాఠశాలలు నెలకొల్పడం జరిగింది మహాత్మ పూలే అడుగుజాడల్లో నేటి యువత కూడా సమాజాన్ని మార్చే క్రమంలో సేవ చేస్తూ విద్యను ప్రదానంగా ప్రోత్సహించాలని కోరడం జరుగుతుంది అంబేద్కర్ గురువు అయిన మహాత్మ పూలే అనేక సంస్కరణలను తీసుకొని రావడం సమాజ సేవ చేయడం జరిగింది పేదలకు కూడా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లో ఉన్న పేదల గురించి ఎన్నో పోరాటాలు చేయడమే కాకుండా అన్ని విధాల పేదలకు సాయం చేయడం జరిగింది. ఆఖరిగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్య ముఖ్య అవసరమని కేవలం ఉద్యోగం కోసమే కాకుండా వ్యాపారం ఉపాధి లాంటి అవసరాలకు కూడా విద్య మార్గం చూపెట్టగలదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విద్య తమ పిల్లలకు నేర్పించాలని కోరడం జరిగింది . ఈ సందర్భం ను పురస్కరించుకొని ఆర్కే సాయన్న కూడా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారిని స్మరించుకుంటూ సమాజ సంస్కర్త పేద బడుగు ప్రజల పట్ల ఉన్న ఆయన ప్రేమ త్యాగం గొప్పదని సావిత్రిబాయి పూలే చేసిన సేవలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ నేటి యువత కూడా అదే మార్గంలో సమాజాన్ని తీర్చిదిద్దాలని అభివృద్ధి మార్గంలో పరిమిత చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, కార్యదర్శి బట్రాజు సాయినాథ్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సి.పి.ఎం!పార్టీ సీనియర్ నాయకులు వల్ల కృష్ణారెడ్డి ఆనారోగ్య కారణాలతో మృతి!...

## మన్యంలోఅనేక ప్రజా పోరాటాలకు, ఉద్యమాలకు. ఆయన నాయకత్వం!... వల్ల కృష్ణారెడ్డి మృతిపట్ల సి.పి.ఎం,పార్టీ,శ్రేణులనాయకులు సంతాపం!... పలువురుపార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పలుసంఘాల నాయకులు అంతిమయాత్ర లో!...



వి.ఆర్.పురం,నవంబర్28(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా!వి.ఆర్.పురం,మండలం కొటారిగోమ్ము గ్రామానికి చెందిన గిరిజననేత,సి.పి.ఎం,పార్టీనాయకులు సీనియర్ నేత వల్ల కృష్ణారెడ్డి, (60) గురువారం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్-ఆర్!కాలనీలోని రామ్ గోపాపపురం,వారికి ఇచ్చిన



గృహంలో తుదిశ్వాస విడిచారు. మృతుడికి,ఇద్దరు కుమారులు వాళ్ల కృష్ణారెడ్డి,రామ్మూర్తి రెడ్డి,ముగ్గురు కుమార్తెలు సరోజిని,కాంతమ్మ, హైమావతి,ఉన్నారు మృతుడు ఆయన భార్య ఇద్దరు కుమారులు జ్యోతిబస్ రెడ్డి,సుందరయ్య రెడ్డి,ఉన్నారు.ఆయన మరణ వార్త తెలుసుకున్న సి.పి.ఎం,పార్టీల నాయకులు వల్ల కృష్ణారెడ్డి,స్వగ్రామం కోటార్ గొమ్ము ఆయన స్వగృహానికి శుక్రవారం చేరుకొనిప్రార్థివ దేహాన్నిసందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. సి.పి.ఎం,పార్టీ, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు సున్నం రాజులు,జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,జెండా కప్పి, నివాళులర్పించారు.కుటుంబానికి ధైర్యంనింపి మేముఅండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తదుపరి వారు మాట్లాడుతూ ఆయన సి.పి.ఎం,పార్టీలో! మండల కమిటీ సభ్యులగా సుదీర్ఘంగా పని చేశారని చెప్పారు. ఉమ్మడిరాష్ట్రంలో రైతుసంఘంలో వ్యవసాయ కార్మిక సంఘంలో, పనిచేశారు.ఉద్యమాలు బ్యాంబో, తునికాకు,భూమిపోరాటం కీలకపాత్ర పోషించారు.పోలవరం వ్యతిరేకంగాఉద్యమంలోభాగంగా ఐ.ఏ.ఎస్,అధికారులను గ్రామంలో నిర్బంధించి పోరాటంచేశారని గుర్తు చేసుకున్నారు.ప్రజల కోసం జైలు జీవితంగడిపారని తెలిపారు. మొదటితరం ఉద్యమకారున్ని కోల్పోయామని ఆవేదంవ్యక్తం చేశారు. వల్ల కృష్ణారెడ్డి, నాయకుడిలా ప్రతీఒక్క నాయకులు,కార్యకర్తలు,పని చేయాలని వారు పిలుపునిచ్చారు. జోహార్ వాళ్ల కృష్ణారెడ్డి,జోహార్ అంటూ నినాదాలు చేశారు. గ్రామ ప్రజలునాయకులు మధ్యలో అంతిమయాత్ర కొనసాగింది. కార్యక్రమంలోసి.పి.ఎం,మండల నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య,పోడియం శ్రీరామ్మూర్తి,వడ్లది రమేష్,



తోవడంరాజు,తాతబాబు,పండ వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, కారం సత్తిబాబు, ఖాదర్,సోడి మల్లయ్య, పూణెం కిరణ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాల విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ వితరణ



మంథని, నవంబర్-28, నేటిశు భోదయ: మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాలలోని 52 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యార్థులకు తమ వంతు చేయూత అందించడానికి మంథని 1972 బ్యాచ్ వారు విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్, పాకెట్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు ఇందిరా, స్వామి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని 1972 బ్యాచ్ కి చెందిన మారుపాక సత్యనారాయణ, చిల్లప్ప గారి నారాయణ, వరాల అరవిందు, రాంపల్లి మారుతి తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్ యుటిఎఫ్ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

## జిల్లా కార్యదర్శి:డిఎస్ నాగేశ్వరరావు




ఏన్కూర్ ,నవంబర్ 28, (నేటి శుభోదయం)::: ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు కల్లూరు నందు జరుగుచున్నాయని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాలలో జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మా చేతులపై విస్తృత సమావేశాల గోడ పత్రికలను (పోస్టర్లను), కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్తృత సమావేశాలకు ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవానీ తదితరులు హాజరవుతారని తెలియజేశారు.సమావేశంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని, కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బానోతు రామచంద్,మూడ పుల్లయ్య,ఉపాధ్యక్షులు వి.శ్రీదేవి,జె.పుల్లయ్య, యుటిఎఫ్ నాయకులు శంకర్రావు,ఎం. నాగేశ్వరరావు,వర్జీనియా, హాతీరామ్, శ్రీధర్,రవి కిరణ్, చంద్ర ప్రకాష్,శ్యాం కుమార్, భీమ్ సింగ్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా విత్తన బిల్లు-2025 పై అభిప్రాయాల సేకరణ



## ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించిన ముసాయిదా విత్తన బిల్లు -2025 పై శుక్రవారం అభిప్రాయ సేకరణ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వ్యవసాయ అధికారులతో పాటు రైతు ప్రతినిధులు, విత్తన డీలర్లు,కంపెనీలు,విత్తన ఉత్పత్తిదారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముసాయిదా విత్తన బిల్లులోని అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముసాయిదా బిల్లులో పొందుపర్చిన నాసిరకం విత్తనాల కారణంగా పంట ఉత్పత్తి,విక్రయ దశలో రైతులకు నష్టం కలిగితే నిర్ణీత కాల పరిమితితో రైతులకు చట్టబద్ధంగా నష్ట పరిహారం అందించేలా నిబంధనలపై చర్చించారు.విత్తన ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి స్పష్టమైన,సమర్ధవంతమైన నియంత్రణ వ్యవస్థను బిల్లులో చేర్చడం,పత్తి,వరి,పప్పు ధాన్యాలు,మొక్కజొన్న, కూరగాయలు తదితర విత్తనాల ఉత్పత్తి,విక్రయ ధరల నియంత్రణ కోసం నిబంధనలు,విత్తన విక్రయదారుల లైసెన్సింగ్ వ్యవస్థ,మార్గదర్శకాలు,సీడ్ టెస్టింగ్,విత్తనాలదిగుమతి,విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నియంత్రణలో ఉన్న లోపాల సవరణ తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.ముసాయిదా విత్తన బిల్లుపై సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): ప్రజలకు రవాణా



సదుపాయం మెరుగుపర్చేందుకు వీలుగా చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులకు మరమ్మతులు జరిపిస్తుండగా,క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద,బైపాస్ రోడ్డు మార్గంలో,డిచ్పల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై కొనసాగుతున్న రోడ్ల మరమ్మతు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.పనులు నాణ్యతతో చేపట్టేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని,పది కాలాల పాటు ఈ పనులు ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా మన్నికగా జరిపించాలని సూచించారు. కాగా,నిజామాబాద్ నగరంలో గోల్ హనుమాన్ నుండి పూసలగల్లి కి వెళ్ళే మార్గంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి ఉన్న ప్రాంతాలను సైతం కలెక్టర్ పరిశీలించారు.పనులను ఇంకనూ ప్రారంభించకపోవడం పట్ల ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు.తక్షణమే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని,వారం,పది రోజుల అనంతరం తాను మరోమారు క్షేత్రస్థాయి పరిశీలన చేయడంతో పాటు పనుల ప్రగతిని సమీక్షిస్తానని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ అధికారి ప్రవీణ్,నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్,ఇనాయత్ తదితరులు ఉన్నారు.



# కళాశాలలో విద్యార్థుల శ్రమదానం



ఏన్కూర్, నవంబర్ 28, (నేటి శుభోదయం):: ఏన్కూరు మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులతోపాటు క్రీడా మైదానం అభివృద్ధికి కృషిచేసిన ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా కళాశాలలో శుక్రవారం శ్రమదానం చేశారు. గ్రామంలోని యువకులు, విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. క్రీడా ప్రాంగణంలో ముళ్లకంప తొలగించి, చుట్టూ డోజర్‌తో వాకింగ్ ట్రాక్ శుభ్రం చేయించారు. కళాశాలతోపాటు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు, వన మహోత్సవం చేపడుతున్న వైద్యులు నాగేశ్వరరావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం, గ్రామస్థులు కె.కోటేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, నరేంద్రబాబు, నసీర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు నివాళులర్పించారు



(నేటి శుభోదయ): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ ట్రస్టు ద్వారా కళాశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు నివాళులర్పించారు.జ్యోతి రావు పూలే వర్ణ వ్యవస్థ , కుల వ్యవస్థ నిర్మూలన, స్త్రీ విద్య కోసం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఎంతో విశేష కృషి చేశారు ని కళాశాల ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం విద్యార్థులకు వివరించారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్, బాబూలాల్, రామారావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, లక్ష్మీ నరసింహారావు, రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్ అధ్యాపకేతర సిబ్బంది లావణ్య, సుహాసిని మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని బోధన్ మండలం అమ్దాపూర్గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు.సర్పంచ్,వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీచేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని,అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు.విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి,ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు సన్మానం

### మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఐక్యాన్ని ఆత్మీయతనను ప్రతిబింభించే ప్రత్యేకత మేడారం సాయి చందు న్యాయవాది



మంథని/రామగుండం, నవంబర్ - 28, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన మేడారం సాయి చందు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు తన క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ను శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మేడారం సాయి చందు మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు రెండవసారి కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిసాన్ రాజ్ చౌహన్ తో పాటు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. రామగుండం అభివృద్ధి కాంగ్రెస్ ఆత్మవిశ్వాసానికి ప్రతిక రాజ్ ఠాగూర్ నాయకత్వం ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచుతుంది. పార్టీపట్ల ఆయన నిబద్ధత ప్రజల పట్ల అంకితభావం రామగుండం నియోజకవర్గం తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలకు వారికి రెండోసారి అధిష్టానం పట్టం కట్టడం జరిగిందని రాబోయే కాలంలో తాను కాంగ్రెస్ పార్టీని పెద్దపల్లి జిల్లాలో పటిష్టంగా తీర్చి తీర్చగల వ్యక్తి అని అది కాంగ్రెస్ పార్టీకి ఎంతో గొప్ప వరమని తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కమిటీ సెక్రటరీ మేడారం సాయి చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిషన్ రాజ్ చౌహన్, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



## బాలాజీనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల బాలాజీనగర్ లోని 'సాయి డెంటినోవా హాస్పటల్', 'శ్రీ వెంకటేశ్వర క్లినిక్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ, నిబంధనల ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ వుందా, లేదా పరిశీలించారు. డాక్టర్ల పేర్లు, వివిధ వైద్యసేవలకు తీసుకుంటున్న రేట్ల వివరాలు, హాస్పటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ స్పష్టంగా, అందరికి కనిపించే విధంగా గోడలపై ఉంచాలని తెలిపారు. హాస్పటల్ ను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పేషంట్లకు త్రాగునీరు, వాష్ రూం, సిట్టింగ్, వెయిటింగ్ హాల్ ల సదుపాయలు కల్పించాలని, హాస్పటల్ రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని, లిఫ్ట్, విద్యుత్తు సదుపాయలు సక్రమంగా వుండాలని, పేషంట్ల రక్షణ, భద్రత కోసం అన్ని ఏర్పాట్లు తీసుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పర్ఫెక్ట్ గా నిర్వహించాలని, హాస్పటల్ లోని పరికరాలను, రిజిస్టర్లను, రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సాయి డెంటినోవా హాస్పటల్ డాక్టర్ వేములపల్లి నరేష్ కు, శ్రీ వెంకటేశ్వర క్లినిక్ డా.కె.శివరామకృష్ణ కు హాస్పటల్ నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనల గురించి తెలిపారు. డి.ఎం.హెచ్.ఓ వెంట హాస్పటల్ జిల్లా రిజిస్ట్రేషన్ సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ వున్నారు.







# రాజమహేంద్రవరం ఎం.పి. శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

### నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, పలు వినతి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే 'బత్తుల'..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి దగ్గపాటి పురందరేశ్వరుని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను, పెండింగ్





వర్కులు, తదితర అంశాలపై ఎంపీ పురందరీశ్వరితో ఎమ్మెల్యే బలరామకృష్ణ సుదీర్ఘంగా చర్చించారు. వీటన్నిటిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

**వీటిలో ముఖ్యంగా -**

రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో బర్డ్ సాంక్చువరీ (పక్షుల సంరక్షణ కేంద్రం) పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. 2) కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని పాండవుల మెట్టగా పిలవబడే బౌద్ధ స్థలాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. 3) అలాగే ఈ ప్రాంతాన్ని సంరక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. 4) కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసి ఆధ్యాత్మికా క్షేత్రంగా అభివృద్ధి చేయాలనీ కోరారు. అదేవిధంగా 5) రాజానగరం మండలం దివాన్ చెరువు అటవీ ప్రాంతంలో జూలాజికల్ పార్క్ (జూ పార్క్) ఏర్పాటు చేసి వివిధ జాతులకు చెందిన జంతువులను, పక్షులను పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే కోరారు. 6) కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో గల స్వయంభు శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసి ఆధ్యాత్మికా క్షేత్రంగా తీర్చిదిద్దాలని, ఆలయానికి వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలని అలాగే ఆలయం వద్ద శివపార్వతుల విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. 7) పుష్కరాలు-2027 దృష్టిలో ఉంచుకుని రాజానగరం నియోజకవర్గంలో పుష్కరాల-2027 ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల పనులకు అనుమతి ఇవ్వాలనీ, సీతానగరం మండలంలో గల పుష్కర ఘాట్‌లను అభివృద్ధి చేయాలని కోరారు. 8) కోరుకొండ మండలం మధురపూడి విమానాశ్రయ పరిసరాల్లో వర్షాకాలంలో నీటి నిల్వలు / మురుగు సమస్యల కారణంగా సమీప రైతుల పొలాలు, ఇల్లు నీట మునగడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా కొన్ని విషయాలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. కాగా పై విషయాలపై పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ అంశాలు అన్ని కూడా పరిశీలించి పరిష్కరిస్తామని తెలియచేసారు.

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు గుత్తా రాధాకృష్ణ మృతి

## నివాళులు అర్పించిన పోతినేని సుదర్శన్ రావు

వైరా నేటి శుభోదయ: వైరా పట్టణానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ గుత్తా రాధాకృష్ణ (72) అనారోగ్యంతో మృతి చెందారు. రాధాకృష్ణ ఆర్టీసీ కండక్టర్ ఉద్యోగం చేసి రిటైర్డ్ అయినారు. ఆర్టీసీ కార్మిక యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి ఉద్యోగులు, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. సిఐటియూ వైరా పట్టణ అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై దృష్టి సారించారు. ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నా వైరా స్టడీ సర్కిల్ కు రెగ్యులర్ గా హాజరవుతూ నిరంతరం అధ్యయనం చేసేవారు. ఆరోగ్యం సహకరించకపోయినా గుత్తా రాధాకృష్ణ పార్టీ పట్ల పూర్తి బాధ్యతతో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం తుది శ్వాస విడిచే వరకు అవిశ్రాంతంగా కృషి చేశారు. నవంబర్ 25వ తేదీ మంగళవారం మృతి చెందిన గుత్తా రాధాకృష్ణకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నా కుమారుడి రాక కోసం భౌతికకాయాన్ని ఖమ్మం మమత హాస్పిటల్ లో భద్రపరిచారు. శుక్రవారం అమెరికా నుంచి రాధాకృష్ణ కుమారుడు రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అమరజీవి కామ్రేడ్ గుత్తా రాధాకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ



పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. విరితోపాటు నవతెలంగాణ మెఫిసీయల్ ఇంచార్జ్ గుత్తా వేణు మాధవ్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, షేక్ జమాల్ సాహేబ్, మల్లెంపాటి ప్రసాదరావు, మచ్చా కృష్ణమూర్తి, పైడిపల్లి సాంబశివరావు బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, కురుగుంట్ల శ్రీనివాసరావు, దేవబత్తిని నరసింహారావు, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, బండారు రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి రామారావు, అట్లూరి శ్రీనివాసరావు, సంక్రాంతి భాస్కరరావు, బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలో ఇద్దరూ డిబార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ- సీ బీ సీ ఎస్- ఒకటవ,మూడవ,ఐదవ సెమిస్టర్(రెగ్యులర్),రెండవ,నాల్గవ, ఆరవ,సెమిస్టం్(2021,2022,2023, 2024,2025బ్యాచ్‌ల)బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి.ఎనిమిదవ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు 2199 మంది విద్యార్థులు ఉండగా 2037 మంది విద్యార్థులు హాజరు అయ్యారు161 మంది విద్యార్థులు గైర్హజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు4775 మంది విద్యార్థులు ఉండగా 4544 మంది విద్యార్థులు హాజరు కాగా 230 మంది విద్యార్థులు గైర్హజరయ్యారు.గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఇద్దరూ డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

### పరిగి శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




నేటి శుభోదయ వికారాబాద్ 28(నవంబర్): ఈరోజు పరిగి శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నవాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గారు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి గారు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి గారు వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి గారు బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్ గారు వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## సామాజిక సేవలో భాగస్వాములు కావాలి




నేలకొండపల్లి, నేటి శుభోదయ : సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండలంలోని రాయిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బెల్లంకొండ సత్యనారాయణ మాధవి దంపతులు 18,500 రూపాయలు విలువ గల సౌండ్ సిస్టంను పాఠశాల సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సౌండ్ సిస్టం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక కళా రూపాలను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు బెల్లంకొండ సత్యనారాయణ మాధవి దంపతులను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, జి రాజు, పి నాగేశ్వరరావు, బి నాగేశ్వరరావు, టి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం




నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు టీఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా విస్తృత సమావేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమాలు ఉధృతం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యారంగ పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం మార్గాలు లక్ష్యంగా సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 న కల్లూరు లో జరిగే జిల్లా కమిటి విస్తృత సమావేశం లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు జ్యోతి. ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య .రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిమ్మ తోట ప్రసన్న నామినేషన్ భారీ ర్యాలీ



వైరా నేటి శుభోదయ : వైరా మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండో రోజు నామినేషన్ కేంద్రాల వద్ద పలు గ్రామాల నుంచి పలు రాజకీయ పార్టీలనాయకులుగ్రామపంచాయతీ సర్పంచ్ . వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల సందడి ఏర్పడింది వైరా మండలం రెబ్బవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిమ్మతోట ప్రసన్న నామినేషన్ దాఖలు చేశారు నామినేషన్ సందర్భంగా రెబ్బవరం గ్రామంలో భారీర్యాలీతోనామినేషన్ కేంద్రానికి పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకున్నారు ఈ సందర్భంగా అభ్యర్థి ప్రసన్న మాట్లాడుతూ రెబ్బవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాదం రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా సతీష్ పిట్టల అంజయ్య గజ్జల రామచంద్రం సిహెచ్ కోటేశ్వరావు జోజి పాల్గొన్నారు



## పీహెచ్.డి సాధించిన ముగ్గు మురళీకృష్ణ



వైరా నేటి శుభోదయ: వైరా పట్టణానికి చెందిన ముగ్గు వెంకటేశ్వరరావు (లేట్) శారాధాదేవి కుమారుడు ముగ్గు మురళి కృష్ణ రాజస్థాన్‌లోని కెరీర్ పాయింట్ యూనివర్శిటీ నుండి 2025 నవంబర్ 27న పీహెచ్.డి పట్టాను విజయవంతంగా సాధించారు. "ఎంచుకున్న కొన్ని యాంటీ-హైపర్‌టెన్సివ్, యాంటీ-వైరల్ ఔషధాలు మరియు వాటి మిశ్రమ ఔషధ మోతాదు రూపాల నిర్ధారణ కోసం విశ్లేషణాత్మక పద్ధతి యొక్క అభివృద్ధి మరియు ధృవీకరణ" అనే శీర్షికతో చేసిన ఈ పరిశోధనను ప్రొఫెసర్ టి. రాజకుమారి, ప్రొఫెసర్ కుమారస్వామి సంయుక్త పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ అధ్యయనం ఔషధ విశ్లేషణలో ఖచ్చితమైన ప్రమాణాలను అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ముగ్గు మురళీకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, నర్సరావుపేటలోని ఏ.ఎం. రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. మురళీకృష్ణ పీహెచ్.డి సాధనను పురస్కరించుకుని కాలేజ్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, సిబ్బంది, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వైరాలో 30 న ఉచిత వైద్య శిబిరం

### ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు

వైరా నేటి శుభోదయ: వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 30 వ తారీకు ఆదివారం శారదా నర్సింగ్ హోమ్ నందు ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ వారిచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాప మురళీకృష్ణ తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపు ను వైరా మండలం కొనిజర్ల మండలం తల్లాడ మండలం ఏన్కూర్ మండలం ప్రజల కు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించబడును తెలిపారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు కావున ఈ మెగా హెల్త్ క్యాంపు ప్రజలందరూ ఉపయోగించవలసిందిగా వారు తెలిపారు గుండెకు సంబంధించిన వ్యాధులు మెదడుకు సంబంధించిన వ్యాధులు కాలేయ జబ్బులు ఆర్థోపెడిక్ పరీక్షలు ఉచితంగా ఈసీజీ టుడి ఈ సి ఓ షుగర్ టెస్ట్ లు ఉచితంగా ఈ హెల్త్ క్యాంప్ లో నిర్వహిస్తారని తెలిపారు.

## వైరా ఇన్చార్జి ఏసిపి గా వసుంధర యాదవ్



వైరా నేటి శుభోదయ: వైరా ఇన్చార్జి ఏసిపిగా వసుంధర యాదవ్ శుక్రవారం రాత్రి బాధ్యతలు తీసుకున్నారు ఇటీవలే కల్లూరు ఎసిపి గా బాధ్యతలు చేపట్టిన వసుంధర యాదవ కు వైరా ఏసిపి ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు ఇక్కడ ఏసీపీగా పనిచేసిన రెహమాన్ సెప్టెంబర్ 30న ఉద్యోగ విరమణ చేశారు అప్పటినుంచి ఇక్కడ ఏసిపి పోస్టు ఖాళీగా ఉంది. అటాచ్మెంట్ అయి వైరాకు రావలసిన ఏసీపీ సారంగపాణి ఉత్తర్వులను డీజీపీ రద్దుచేసి ఇటీవలే జిఎంహెచ్ఎస్ లోని ఏ సి పి శ్రీనివాసును వైరాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు అయితే ఆయన ఇంకా బాధ్యతలు తీసుకోలేదు కారణాలు తెలియ రాలేదు దాంతో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ వైరా ఇన్చార్జ్ ఏసిపి గా బాధ్యతలు తీసుకున్నారు సబ్ డివిజన్ లోని సీఐలు ఎస్సైలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

### వైరా ఎస్సై పుష్పాల రామారావు



వైరా నేటి శుభోదయ: సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని వైరా ఎస్ఐ పుష్పాల రామారావు ఓ ప్రకటనలో హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల పై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం.. షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు వైరా పట్టణ పోలీసులు అన్ని గ్రామాల వాట్స్ ఆప్ గ్రూప్ లలో ఉంటూ ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా హద్దు మీరి సోషల్ మీడియా లో విమర్శలు చేస్తే చర్యలుంటాయని పేర్కొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒకరి బాధ్యత




మంథని/పెద్దపల్లి, నవంబర్-28, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలోని మస్జిద్ ఆవరణలో శుక్రవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని , బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త దయా అరుణ అన్నారు.



బాల్య వివాహల నిషేధ చట్టం- 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరం లోపు, మగపిల్లలకు 21 సంవత్సరం లోపు వివాహాలు చేయటం చట్ట రీత్యా నేరం, బాల్య వివాహనికి అనుమతినిచ్చిన, వివాహాన్ని నిర్వహించిన, జరగటానికి సహకరించిన బాల్య వివాహానికి హాజరైన వారందరూ నిందితులుగానే పరిగణించబడతారు. ఈ నేరానికి గాను సెక్షన్9,10,11,(1) మరియు13(10), ప్రకారం గరిష్టంగా 2 సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి. బెయిల్ లభించని నేరం. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098, 112, 100 లకు ఉచితంగా ఫోన్ చేసి తెలుపాలని, బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు మహిళల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుచరిత, సమత,యం.డి మోహిన్,యం.డి రహీం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ మతిన్, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు విలువ..నాయకుడి నిజమైన గౌరవం..ప్రజల ఆమోదంలోనే



వైరా నేటి శుభోదయ: ప్రజాస్వామ్యంలో ఓటు పత్రం..కేవలం ఒక కాగితం కాదు..అది ప్రజల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం.ఎన్నికల సమయంలో ఇచ్చే ఓటు మాత్రమే..ఒక నాయకుడిని గెలిపిస్తుందా ? లేదా ప్రజలు ఏకగ్రీవంగా మద్దతు ఇస్తేనే నిజమైన నాయకత్వం రూపు దాలిస్తుందా?ఈ ప్రశ్న ఈరోజు రాజకీయ వా తావరణంలో మరింత ప్రాధాన్యం సంతరించు కుంటుంది.ఓటు ఉన్నచోట అ భిప్రాయం ఉంటుంది.ఓటు అంటే ప్రజాస్వామ్య శ్వాస.ప్రజలు ఓటు వేయ గ లిగితేనే నేతల పనితీరు నిర్ణయం ఉంటుంది.ఒక ఓటు మారితే ఫలితం మారుతుంది..ఒక నిర్ణయం మారితే భవిష్యత్తు మారుతుంది..ఏకగ్రీవం అం టే ఓ ట్ల అవసరం లేకపోవడంమా ? ఏకగ్రీవం అంటే..ప్రతి ఒక్కరు ఒకే నాయ కుడిని అంగీకరించడం..అది విశ్వాసంతో రావచ్చు..లేదా ప్రతిపక్షం లేకపోవ డం వల్ల కూడా రావచ్చు.అందుకే ప్రశ్న : నాయకుడిని గెలిపించేది బలవంత పు ఏక గ్రీవమా? లేక ప్రజల హృదయాలనుండి వచ్చే నిజమైన ఏకగ్రీవమా?

### ఓటు విలువ ప్రజాస్వామ్య పునాది..

ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు.బాధ్యత కూడా..ఓటు వేయకపోతే వి మర్శించే హక్కు సగం మాత్రమే ఉంటుంది. ఓటు అమ్ముకోవడం అంటే..భవి ష్యత్తు అమ్ముకున్నట్లే..ఓటు విలువను అర్థం చేసుకున్న ప్రజలే మంచి నాయ కులను తీర్చి దిద్దుతారు.

### నిజమైన నాయకుడు అంటే ఏమిటి ?

ప్రజల సమస్యలు వింటాడు..పని చేస్తాడు వాగ్దానాలను నిలబెట్టుకుంటాడు. మరియు తన గెలుపు ఓటుతోనా.. ఏకగ్రీవమైనన్నది కాదు..ప్రజల విశ్వాసం తో వచ్చింది అనే గౌరవం కలిగి ఉంటాడు.

### ప్రజలకు సందేశం..

మీ ఓటు..మీ భవిష్యత్తు ఓటు అమ్మకండి.విలువ తగ్గనీయకండి..నాయకు డిని పరీక్షించి ఎన్నుకోండి..ఏకగ్రీవం అంటే..ఒక నాయకుడిని ప్రజలు ప్రేమతో నమ్మకముతో ఎన్నుకున్న గ్రహీక..ఏకగ్రీవానికి నిజమైన శక్తి ఓటు యొక్క వి లువ తెలుసుకున్న ఓటర్లలోనే ఉంది.

## ప్రతి బీసీ బిడ్డ పూలే చరిత్రను అర్థం చేసుకోవాలే

### మహనీయులను విస్మరిస్తున్న కాంగ్రెస్ పాలకులు

### రాజ్యాంగం అనుసరించాలనే పోరాటం చేస్తున్నం

### కాంగ్రెస్సోళ్లు ఒక్కరినే పూజిస్తరు...వాళ్ల గురించే చెప్తరు

### మహనీయుల చరిత్ర తెలుసుకుంటేనే భవిష్యత్తు బాగుంటది

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, నవంబర్-28, నేటిశుభోదయ: మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రను ప్రతి బీసీ బిడ్డ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు,. జ్యోతీరావు పూలే



వర్ధంతి సందర్భంగా మంథనిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లైనా అత్యధిక శాతం బీసీలకు పూలే అంటే తెలియకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి అంబేద్కర్ అర్థం అయిండు కానీ బీసీ వర్గాలకు పూలే అర్థం కాలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు మహనీయులను వాడుకుని అధికారంలోకి వస్తున్న



కాంగ్రెస్ పాలకులు అటు తర్వాత వారిని విస్మరిస్తున్నారని వివరించారు. ఇప్పటికి బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి కేవలం 17శాతం మాత్రమే అమలు చేశారని, ఇదే కాంగ్రెస్ నైజం అని గమనించాలని, ఇదే విషయాన్ని ఆనాడు పూలే చెప్పారన్నారు. రాముడు కృష్ణుడి చరిత్ర తాల పత్ర గ్రంథాల్లో రాసి ఉందని పురోహితులు చెప్తే మనకు తెలుస్తుందని, కానీ ఆనాడు పరిపాలించిన బ్రిటిష్ పరిపాలన అనంతరం వచ్చిన రాజ్యాంగంలో పూలే చరిత్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అప్పటి చరిత్రనే పూలే చరిత్ర ఉందని కానీ ఇప్పటి వరకు మనం అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపెరిగిన తరుణంలో యూట్యూబ్‌పెన్ చేస్తే అన్ని విషయాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. తన పుట్టుక గురించి ఎవరికి తెలియకపోయినా తన చావు మాత్రం గొప్పగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అనుసరించే అన్ని అమలు చేయాలన్నదే తన పోరాటం అని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యే కాక ముందు నుంచే మహనీయుల చరిత్రను చాటి చెప్తున్నామని, 2016లో ఇక్కడ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పదేండ్లకే రిజర్వేషన్‌లు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే ఇరువై ఎండ్లు పెంచుకోవాలని చూస్తున్నారని అన్నారు.ఒకరు ఎదిగితే మరో పదిమందిని పైకి తీసుకురావాలని చూడాలే తప్ప, కేవలం మనమే ఎదుగాలని చూడద్దని ఆయన సూచించారు.ఒక కవి, ఒక సైంటిస్టు, ఒక డాక్టర్, ఫిలాసఫర్ కలిస్తె జ్యోతిరావుపూలే అని అంత గొప్ప మహనీయుడని ఆయన అభివర్ణించారు, ఆనాడే వ్యవసాయం,చదువు మట్టి గురించి గొప్పగా ఆలోచన చేశారన్నారు, ఆనాడు బ్రాహ్మణులు నడిపిన పత్రికల్లో సైతం పూలే ఆలోచనలను రాశారని, అంత గొప్ప మహనీయుడి గురించి మనం అర్థం చేసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.చదువు సంస్కారం భవిష్యత్ కోసమేనని చెప్పిన మహనీయుడని వివరించారు. వర్షాధారిత పంటలతో ప్రమాదం అని, చెరువులు, కుంటలు బావులు తవ్వడంతో పాటు గుట్టలపై చెక్‌డ్యాంలు నిర్మించుకోవాలని చెప్పాడని ఆయన గుర్తు చేశారు. ఓపెన్ కాస్ట్ సందర్శనలో బాల గోపాల్ సైతం పూలే మాటలనే గుర్తు చేశారన్నారు. మహనీయులను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్సోళ్లు కేవలం ఒక్కరినే పూజిస్తారని, వారి గురించే చెప్తరని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికి తాను ప్రతి రోజు మహనీయుల గురించే ఆలోచన చేస్తానని, పూలే చరిత్రలోని 65 అధ్యాయాల్లో 45 అధ్యాయాలు విన్నానని తెలిపారు. పూలే, అంబేద్కర్‌లను అర్థం చేసుకుని రేపటి తరాలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులకు తనను దేషిస్తారని, ఆనీ ఎందుకు



దేషిస్తున్నారో తెలియని, అలాగే తమ నాయకుడిని పొగుతారని, ఎందుకు పొగుడుతున్నారో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. భవిష్యత్ గురించి గొప్పగా ఆలోచన చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే, రాజ్యాంగం అందించిన అంబేద్కర్‌ల చరిత్ర తెలుసుకుని వారిని అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం జ్యోతిరావు సావిత్రీబాయి పూలే చిత్రపటాలను పలువురికి అందజేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 28(నేటి శుభోదయ): అణగారిన కులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు,పేద వర్గాలు ,మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు శుక్రవారం పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమానత్వం కోసం సమాజంలోని అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించడం కోసం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు, అన్యాయాలు దూకుడు విధానాలపై ఉద్యమించిన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన పూణేలో మహిళల చదువు కోసం 1948లో మొట్టమొదటి పాఠశాల స్థాపించారు అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈరోజు మహిళలు విద్యానభ్యసించుచున్నారంటే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పుణ్యమయాని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు ,మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

### డి.జే లు పూర్తిగా నిషేధం: పోలీస్ కమీషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): నిజామాబాదు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా ర్యాలీ లు నిర్వహించాలి అనుకుంటే సంబందించిన రిటర్నింగ్ అధికారి,పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని,అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుందని,కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,నిర్వహకులు నియమాలను పాటించి,ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరుకుంటున్నాం.



**జిల్లా లో డి.జే లు వాడకం పూర్తిగా నిషేధం.**

శాంతి భద్రతలు,ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణలో అందరి భాగస్వామ్యం అత్యంత కీలకం అని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్., తెలియజేయడం జరిగింది.

## లక్ష్మిగూడ నూతన కాలనీ సంక్షేమ అధ్యక్షుడు అడిగే రాజు.

### రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్.

### స్థానిక సమస్యల మీద లక్ష్మి గూడ కాలినివాసులు.

### కాలనీ ప్రజలకు అసోసియేషన్ సభ్యులు హామీ ఇచ్చారు.



రాజేంద్రనగర్ (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 28: శుక్రవారం ఉదయం లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడిగే రాజు సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి కాలనీలో ఉన్నటువంటి సమస్యల గురించి వివరించడం జరిగింది కాలనీలో ఉన్నటువంటి రోడ్లు డ్రైనేజీ పార్కులు అనేక సమస్యలు ఉన్నాయి వాటి గురించి వివరించి చెప్పడం జరిగింది కాలనీలో కొన్ని సమస్యలు ఉన్న విషయం వాస్తవమే అధికారులు కాలనీ విస్మరించిన విషయం తెలిసిందే తొందర్లోనే పూర్తిస్థాయిలో లక్ష్మీ కూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధిని చేస్తానని చెప్పడం జరిగింది ఎల్ఐసి ప్రాంతంలో గతంలో భూగర్భ డ్రైనేజీ నిర్మించిన రోడ్లు వేయలేదని ఎమ్మెల్యేకి చెప్పడం జరిగింది ఎమ్మెల్యే దానికి స్పందిస్తూ పూర్తిస్థాయిలో భూగర్భ ట్రై చేసి రోడ్లు తొందరలోనే వేయిస్తానని కాలనీ ప్రజలకు అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడ్డా అసోసియేషన్ సభ్యులని అభినందించారు అభివృద్ధి విషయంలో పూర్తిస్థాయిలో కాలనీ అభివృద్ధి చేస్తానని చెప్పారు.

## బిఆర్ఎస్-బిజెపి నేతలు భారీగా కాంగ్రెస్ లో చేరికలు

### చీమన్‌పల్లిలో రాజకీయ హీట్ !



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): సిరికొండ మండలం చీమన్పల్లి గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్,బిజెపి కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో కొత్త సందేశం ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ"కాంగ్రెస్ పేదల పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు,నాయకులు మా వైపు ఆకర్షితులవుతున్నారు" అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత రేషన్ కార్డు,ఉచిత సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,మహిళలకు వడ్డీ లేని రుణాలు,రైతు బీమా,రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే,రాబోయే చీమన్‌పల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు రాజేందర్ నేతృత్వంలో క్యాతం జలంధర్ రెడ్డి,ఏలేటి బాపురెడ్డి,కాటిపల్లి నడిపి గంగారెడ్డి,మాలవత్ లింబాద్రి,మాలవత్ భూపతి,బంతిలాల్,స్వరాజి,మాలవత్ మదన్‌లాల్,ముఖ్కి తిరుపతి,నాగపురం మహేందర్,సాయిలు,మల్లేష్,ఏనుగు రాజారెడ్డి,గొల్లెం నరసయ్య,శేఖర్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## గీతాంజలి విద్యార్థులకు చెకుముకి జిల్లాస్థాయి బహుమతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ద్వితీయ స్థానాన్ని సాధించారు. శుక్రవారం నయాబజార్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు పి నవదీప్, వై సంజన, జి ఈశ్వర్ ప్రకాష్ లు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. వీరికి జనవిజ్ఞానిక వేదిక వారు మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, పాఠశాల డైరెక్టర్లు టి. పద్మ,టి అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## చలనచిత్ర టీవీ నాటకరంగం రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి

### మేనేజింగ్ డైరెక్టర్ కెవి విశ్వనాథ్ ప్రకటన.
### గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో
### ప్రదర్శన రంగంలో కళాకారులను ప్రోత్సహించాలి.



విజయవాడ (నేటి శుభోదయ) ప్రతినిధి నవంబర్ 28: మన రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ,ఈ నెల 20 నుండి 28 వరకు గోవాలో నిర్వహించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-2025 లో ప్రదర్శించిన రాష్ట్ర శకటం మొదటి బహుమతిని కైవసం చేసుకుందని రాష్ట్ర చలన చిత్ర టి.వి, నాటకరంగ అభివృధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 20 శకటాలు ఈ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉత్సవాలు ముగింపు రోజైన శుక్రవారం శకటాలకు ప్రదర్శనల ఆధారంగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారన్నారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మన రాష్ట్ర శకటం






ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ నుండి మొట్టమొదటిసారిగా ఇతి వృత్తం తో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసినందుకు రాష్ట్ర శకటానికి మొదటి బహుమతి లభించగా, రెండో బహుమతి కర్నాటకకు చెందిన హొమబుల్ మూవీ మేకర్స్ కు, మూడవ బహుమతి గోవాకు చెందిన వేవ్స్ ఓటీటీ శకటాలకు లభించిందన్నారు. మన శకటంలో ముఖ్యంగా రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ అఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. రాష్ట్ర శకటం మొదటి బహుమతికి ఎంపిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృధి సంస్థ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్, సిబ్బంది, శకట రూపకర్త శిరీష అడ్వర్టైజ్ మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గురుబాబు లను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అభినందించారు.

## ఎ.ఆర్/సివిల్ పోలీసు సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్, టీ షర్టులు పంపిణీ చేసిన పోలీసు కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ) : చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్., నిజామాబాదులోనీ ఎ.ఆర్,సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ బ్లాంకెట్స్,టీ షర్ట్స్ లు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ ఉలెన్ బ్లాంకెట్స్ లు సద్వినియోగం చేసుకోవాలని,విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి(ఎ.ఆర్)రామ్ చందర్ రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్(అడ్మిన్),తిరుపతి(వెల్ఫేర్)తదితరులు ఉన్నారు.

## మంథని మండలంలో సర్పంచ్ నామినేషన్ కు 65, వార్డు మెంబర్ కు 82

### మంథని ఎంపీడీఓ కంకణాల శ్రీజా రెడ్డి



మంథని,నవంబర్-28, నేటిశుభోదయ: మంథని మండలంలోని 35 గ్రామపంచాయతీలలో రెండో రోజు శుక్రవారం సర్పంచ్ నామినేషన్ లకు 65, వార్డు మెంబర్ కు 82 దాఖలయ్యాయని మంథని ఎంపీడీఓ కంకణాల శ్రీజా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కూడా నామినేషన్ల పర్వం కొనసాగుతుందని సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థులు చివరి రోజు నామినేషన్లు సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ లు సమర్పించుకొని అధికారులకు సహకరించాలని ఆమె కోరారు.

## పచ్చదనం పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలి!...

### తడిచెత్త పొడిచెత్త!ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు మహిళా సంఘాలు సహాకారం ఎంతో అవసరం!... క్లిన్"అండ్"గ్రీన్ తీమ్5 పై!... ఎం.పి.డి.వో!ఇమ్మానియల్!... ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, ఏ.పి.ఓ,రెడ్డి బాబు!... వెలుగుఏ.పి.ఎం,స్వామి!...







వి.ఆర్.పురం, నవంబర్28(నేటి శుభోదయం ప్రతినిధి): పచ్చదనం, పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించి, క్లిన్" అండ్"గ్రీన్,తీర్చిదిద్దే ఆవశ్యకత ఎంతైనా అవసరమని ఏం.పి.డి.వో, ఇమ్మానియల్, ఎన్.ఆర్.ఈ. జి.ఎస్,ఏ.పి.ఓ,రెడ్డి బాబు, వెలుగు ఏ.పి.ఎం, స్వామి,స్పష్టంచేశారు. శుక్రవారం ఎం.పి.డి.వో,మీటింగ్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత,పచ్చదనం మన అందరి బాధ్యతగా భావించాలని సూచించారు. డ్వాక్రా మహిళలు,(ఎస్.హెచ్.జి)యాక్టివ్ సభ్యులు,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు,(బుక్ కీపర్లు)ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు.11పంచాయతీల్లో ఉన్న,వి.ఓ.ఏ.లు యాక్టివ్ సభ్యులు, మీ,మీ,సమావేశాల్లో మంచిగా పెర్ఫార్మెన్స్ చేయాలని,మహిళలకు సంబంధించి,కార్యక్రమాలు నిర్వహించే సమయంలో మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ మహిళ తన గృహంలో సేకరించే చెత్తను విడివిడిగా సేకరణ చేసేందుకు మీరందరూ చొరవ చూపాలని ఆదిశగా మీరు చేస్తే ప్రభుత్వ ఉద్దేశించిన సంకల్పం నెరవేరుతుందని,చెప్పారు.తడి చెత్త,పొడిచెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు వేరు వేరుగా చెకరుంచేందుకు మీరు అద్భుతంగా పనిచేయాలని అన్నారు.తడిచెత్త,పొడిచెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ చేస్తామని, త్వరలో దీనికోసం అద్భుతమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని వివరించారు.ఈ సమావేశ కార్యక్రమంలో, ఎన్.ఆర్.జి.ఎస్,క్లస్టర్,ఏ.పి.డి, శ్రీకాంత్, 11పంచాయతీల నుండి డ్వాక్రా మహిళలు యాక్టివ్ సభ్యులు,గ్రామ పంచాయతీ అధికారులు,తదితరులు హాజరయ్యారు.

## నాలా ఆక్రమణపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు..

### శ్రీ చైతన్య కళాశాల బరితెగింపు వెనుక 'మతలబు' ఏమిటి? నాళాల ఆక్రమణ తో జలమయం అవుతున్న కాలనీ ప్రజల గోడు పట్టదా..






శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినగూడ ప్రాంతంలో ఐదు ప్రధాన చెరువులను కలిపే అత్యంత కీలకమైన గొలుసుకట్టు నాలా ఆక్రమణ పెను సంచలనం సృష్టిస్తోంది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే, పట్టపగలు ఈ జీవనాలా రూపురేఖలు మార్చివేసి, దారి మళ్లించి, శాశ్వత బాక్స్ డ్రైన్‌ను నిర్మించినా, అడ్డుకోవాల్సిన ప్రభుత్వ మూడు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ అంతే కాకుండా నాలా కబ్జాపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు నవంబర్ 14, 2025న తనిఖీ నిర్వహించి, శ్రీ చైతన్య యాజమాన్యం నాలాను ఆక్రమించి, మట్టి వ్యర్థాలతో పూడ్చివేసినట్లు ధృవీకరించారు. దీనిపై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవంబర్ 15న తక్షణ చర్యల కోసం జీహెచ్ఎంసీ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు అధికారిక లేఖలు అందజేశారు.లేఖలో ఆక్రమణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగిందని నాలాలో వ్యర్థాలు వేయడాన్ని నిలిపివేసి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ కు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు ఈ ఆదేశాలన్నీ లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల మేరకు తప్పనిసరని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు.కబ్జా పై అధికారుల పాత్ర కొట్టొచ్చినట్లు ఉంది అని తేట తెల్లం అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం పనులు మొదలుపెట్టిన యాజమాన్యం, నాలాను లోలోపల కబ్జా చేసి, దాని దారి మార్చి, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన విషయం స్థానిక అధికారులకు తెలియకుండా ఉందా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఐదు చెరువుల అనుసంధాన మార్గాన్ని దారి మళ్లించి, పూడ్చివేసి, బాక్స్ డ్రైన్ నిర్మించాలంటే... స్థానిక అధికారుల సహకారం మరియు పాత్ర లేకుండా సాధ్యపడే పని కాదు, అని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంతటి భారీ అక్రమ నిర్మాణం పట్టపగలు జరుగుతున్నా, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అధికారుల అండదండలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. చర్యల జాప్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు లేఖ అందించి రోజులు గడుస్తున్నా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడంలో ఆలస్యం వహిస్తుండటంపై స్థానికులకు తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని, ఈ నాలా ఆక్రమణ వెనుక వారి పాత్ర కూడా ఉందనేందుకే ఈ నిష్క్రియత అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల నాలాను పూర్తిగా పూడ్చివేసిన కాలేజ్ యాజమాన్యం. ప్రభుత్వం ఒక పక్క చెరువులు, నాళాలను ఆక్రమణల కి గురి కాకుండా హైడ్రా ను ఏర్పాటు చేసి అద్భుతమైన ఫలితాలను చూపిస్తుంటే, అధికారుల పని తీరు ఇలా ఉందని అన్నారు అధికారులు ఇకనైనా జాప్యం విడనాడి, లోకాయుక్త ఆదేశాల మేరకు తక్షణమే నాలా ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాలాను పూర్వస్థితికి తీసుకురావాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వినాశనానికి కారకులైన కబ్జాదారులపై, వారికి వంత పాడిన అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన..

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు, ఇ నెల 25 నుండి మూడు రోజులపాటు హైటెక్స్ లో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇ ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించమని అన్నారు వివిధ దేశాల నుండి యాభై వేల పైగా సందర్శకులు వచ్చారు అని అన్నారు పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు







ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు 40 ఫీట్ల రోడ్ల అనుమతి నిబంధనను తొలగించాలని అన్నారు అలాగే కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమను ఏర్పాటుచేసుకునేవారికి విధించిన హెచ్ఎండిఏ నిబంధనను తొలగించి పౌల్ట్రీ రైతులకు ఉపశమనం కల్పించాలి అన్నారు అలా జరిగితే పౌల్ట్రీ పరిశ్రమ మరింత మెరుగుపడుతుందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌల్ట్రీ రైతులకు విద్యుత్ సబ్సిడీ కల్పిస్తే పౌల్ట్రీ రంగం తెలంగాణలో నెంబర్ వన్ అవుతుంది అని అన్నారు. ముఖ్యంగా యువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేశించడం ద్వారా దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అన్నారు. యువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేధించడం దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు.బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తి 2 స్థాయిలో చికెన్ ఉత్పత్తి లో 4 వ స్థానంలో ఉండడం దేశానికే గర్వ కారణం అన్నారు గుడ్డు వినియోగం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది మాల్ న్యూట్రిషన్ విషయంలో గుడ్డు వినియోగం చాలా అవసరం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పేరుతో అనేక సబ్సిడీ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం చేస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రెండు పౌల్ట్రీ రంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలి అప్పుడే ఈ రంగం అభివృద్ధి చెందుతుందిఅని తెలిపారు.

## అన్ని పంచాయతీలలో బిజెపి పోటీ

ఏన్కూర్, నవంబర్ 28 , (నేటి శుభోదయం):: అన్ని పంచాయతీల్లో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొండపు సాయి అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ నాయకుడు పొట్టంపల్లి శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసినబిజెపి పార్టీ విస్తృత సమావేశంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బోల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ... ఏన్కూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని దీంతో పార్టీ





బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. కింది స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పొత్తు లేకుండా సింగిల్ గానే బరిలోకి దిగుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మంగా తీసుకుందని పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలంగా ఉనికి చాటుకోవడం ద్వారా భవిష్యత్తులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేయాలన్న లక్ష్యంతో ప్రణాళికలు వేస్తుందని ఆయన అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో బిజెపి పార్టీ జండా ఎగరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రభారి దొడ్డ అరుణ, బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నల్లబ్బోల రమేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, మోర బోయిన కృష్ణ, పొ ట్టంపల్లి శ్రీనివాసరావు, నాగేంద్రబాబు నాయక్, బోల్లి మురళి, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే 135వ వర్ధంతి వేడుకలు



పెద్దపల్లి:ముత్తారం:నేటి శుభోదయం-28: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కోమటిపల్లి రాజేందర్, బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 135వవర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిపల్లి రాజేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని,ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలని,కుల వివక్ష లేని నవ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. పెద్దపల్లిలో ఏర్పాటు చేస్తున్న బస్ డిపోకు జ్యోతిరావు పూలే పేరు పెట్టాలని,వారి దంపతులకు భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలు అందరూ ఐక్యం కావాలని,42% బీసీ రిజర్వేషన్లు అమలయే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి నరేష్,నాగుల మల్యాల రాజు చారి,కోమటిపల్లి సదానందం,బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఒక లక్ష 75 వేల ఎల్ఓసి అందజేత

### పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



### అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

మంథని రూరల్, నవంబర్-28 నేటి శుభోదయ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన వేముల నిఖిల్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 1,75,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఆసుపత్రి కి వెళ్ళి అందచేయడం జరిగింది. నిఖిల్ కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాను వస్తున్నది తస్మాత్ జాగ్రత్త



పులిచెర్ల, నవంబర్ 28,(నేటి శుభోదయ) : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తుఫాన్ గా మారి పులిచెర్ల మండలంలో ఈనెల 30వ తేదీభారీ వర్షాలు ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసిల్దార్ జయసింహ అన్నారు. 30వ తేదీ ఆదివారం అవసరమైతేనే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలని, వాగులు వంకల వద్దకు వెళ్లరాదని ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తహసిల్దార్ కోరారు.

## సర్పంచి పదవి నాకొద్దు బాబు నాకొద్దు

## మక్తగూడ సర్పంచ్ కాట్న రాజు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 28: షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం మక్తగూడ గ్రామ మాజీ సర్పంచ్ కాట్న రాజు భావిద్వానికి గురయ్యాడు కడుపులో ఉన్న బాధను చెప్పుకున్నాడు కొత్తూరు మండల్ మక్తగూడ గ్రామపంచాయతీకి గత ప్రభుత్వంలో సర్పంచ్ గా పని చేశాడు. గ్రామ పంచాయతీకి ఎలాంటి నిధులు రాకపోవడంతో గ్రామంలో ఉన్న ప్రజల లపై తన యొక్క పని విధానాన్ని చూపించుకోవడానికి కనీసం ఐదు సంవత్సరాల లోపు 80 లక్షల రూపాయల వరకు సొంత నిధులతో ఖర్చులు చేసి గ్రామపంచాయతీ భవనము రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేశాడు కానీ ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ ఉన్న ప్రభుత్వంలో ఎలాంటి నిధులు మంజూరు కాలేవని ఆవేదనకు గురయ్యాడు. సర్పంచి అవ్వడంతో సుల్తానిధులతో కనీసం 80 లక్షల వరకు ఖర్చు చేశానని ఇప్పుడు నా పరిస్థితి అప్పులపాలైందని మీడియా ముందు ఆవేదన చెందాడు కనుక ఇప్పుడు వేసే కొత్త సర్పంచులు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేయదని విజ్ఞప్తించారు. ఏ ప్రభుత్వం కూడా ఆదుకోదని అన్నారు సర్పంచులు నామినేట్ చేసిన వారికి ఒక ముఖ్య సందేశం అందజేశారు సొంత నిధులతో డబ్బులు ఖర్చు చేయదని అలాంటి పదవులు పనికిరాని అన్నారు కనుక సర్పంచులు నామినేషన్ చేసే వాళ్ళు డబ్బుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు

## వెంకమ్మగూడ సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ నామినేషన్ దాఖలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 28: షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి గొల్లపల్లి అశోక్ తో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులతో కలిసి వీర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యే సహకారంతో బిఆర్ఎస్ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నేను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నా యొక్క జీవితం ప్రజలకు సేవ చేయడానికి అంకితం చేస్తానని అన్నారు.

## మల్లాపూర్ మరియు గూడూర్ నామినేషన్ కేంద్రాలని పరిశీలిస్తున్న

### శంషాబాద్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 28 : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కొత్తూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల గాను ఎన్నికల అధికారులు 4 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ మండలంలోని మల్లాపూర్ గూడూరు లో ఏర్పాటుచేసిన నామినేషన్



కేంద్రలని పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా సూచనలు చేశారు. ఎన్నికల నియమాలకు ప్రజల సహకరించాలని,ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సిఐ నరసయ్య, ఎస్సై సత్య శిలారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ , ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు , పెన్షనర్స్ బకాయిల విడుదలకు కృషి చేస్తా : పిఆర్టియు టిఎస్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

### ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షను విరమింప చేసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు ,




పెన్షనర్స్ బకాయిలు , పెండింగ్ డిఎ లును విడుదల చేయాలని పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పిఆర్టియు టిఎస్ ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్ష శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముగియడం తో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి దీక్షలో కూర్చున్న



ఉపాధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు . జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన దీక్ష ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు



అవుతున్న ప్పటికీ ఉద్యోగులు , ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం శోచనీయమని , ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు . ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు , పెన్షనర్స్ బకాయిలు , పెండింగ్ డిఎలు విడుదల , పిఆర్సి ఏర్పాటు , సిపిఎస్ రద్దు తదితర



సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులను కలిసి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసామని , నెలకు 700 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా నిధులు విడుదల చేయక పోవడం తో ఉద్యోగులు , ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురయ్యారని దాని పర్యవ స్థానమే ఖమ్మం జిల్లాశాఖ చేపట్టిన 30 గంటల నిరాహార దీక్షని పేర్కొన్నారు . దీక్ష విరమణ కార్యక్రమం లో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డి , పిఆర్టిపి రాష్ట్ర అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు మోతుకూరి మధు , కే వెంకట నర్సయ్య , ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు , అసోసియేట్ అధ్యక్షులు విజయ్ అమృత కుమార్ , బ్రహ్మ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వరరావు , రెబ్బా శ్రీనివాసరావు , మదార్ హుస్సేన్ , జిల్లా బాధ్యులు రత్న కుమార్ , రవికుమార్ , వినోద్ కుమార్ , కిరణ్ కుమార్ , చాంద్ బేగం మహబాద్ , కొత్తగూడెం , సూర్యాపేట జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# మనసులు కలిస్తే... సేవా మహోత్సవం

### చైర్మన్ డాక్టర్ సన్నీ. ఈపీఎఫ్ఓ ఫార్మేషన్ డే లో వి ఫర్ పీపుల్ కార్యక్రమం. ఈపీఎఫ్ఓ స్థాపక దినోత్సవం సందర్భంగా



రాజమండ్రి (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 28: రాజమండ్రి ఈపీఎఫ్ఓ కార్యాలయం ఆధ్వర్యంలో, " వి ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్" సహకారంతో ఈరోజు గోదావరి లంక ప్రాంతంలోని జాలరుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, దోమతేరలు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ శాఖ, స్వచ్ఛంద సేవా సంస్థ, స్థానిక ప్రజలు కలిసి సేవాభావంతో ముందుకు రావడం సమాజానికి ఒక మంచి సందేశంగా నిలిచింది.



ప్రతిరోజూ ప్రజల సేవలో నిమగ్నమై ఉండే రాజమండ్రి ఈపీఎఫ్ఓ ఉద్యోగులు తమ విలువైన సమయాన్ని ఈ ప్రత్యేక దినాన సామాజిక సేవ కోసం కేటాయించడం హృదయాన్ని హత్తుకునే విషయం. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రేరణనిచ్చిన రాజమండ్రి ఈపీఎఫ్ఓ కమిషనర్ కి, ఉద్యోగులందరికీ, స్టాఫ్, రెక్రియేటింగ్ క్లబ్, యూనియన్ సభ్యులకు "వి ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్" తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గోదావరి లంక జాలరుల జీవితం రోజువారీ కష్టసాధ్య పరిస్థితులతో నిండిఉంటుంది. రేపటి జీవనం ఎలా ఉంటుందో తెలియని అనిశ్చితి, ఆర్థిక ఇబ్బందులు, వృత్తి సంబంధిత సవాళ్లువారి జీవితాన్ని ప్రతిరోజూ పరీక్షిస్తూనే ఉంటాయి. అలాంటి కుటుంబాలకు 2 నెలలకు సరిపడే నిత్యావసర వస్తువుల వి ఫర్ పీపుల్ భరోసా కిట్స్, కూరగాయలు,దోమతేరలు,బియ్యం,బిస్కట్స్ వంటవి 40 కుంటుంబాలకు అందించడం జరిగింది. ఇది కేవలం సహాయం మాత్రమే కాదుబీ వారి కష్టకాలంలో వారు ఒంటరిగా లేరన్న నమ్మకాన్ని, సమాజం వారి పక్కనే నిలుస్తుందన్న ధైర్యాన్ని అందించే సందేశం. ప్రభుత్వ శాఖలు, సేవా సంస్థలు, ప్రజలు ఇలా ఒక చోట కలిసొచ్చినప్పుడు సమాజం ఎంత మంచి దిశగా సాగుతుందో ఈరోజు జరిగిన ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంగా చూపించింది. సేవ, మానవత్వం, పరస్పర సహకారంఈ మూడు విలువలు కలిసినప్పుడు సమాజం మరింత సుందరంగా మారుతుంది. "వి ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్" ప్రేమ, సేవ, మానవత్వం అనే విలువలను ఆధారంగా చేసుకుని ఎల్లప్పుడూ ముందుకు సాగుతోంది. బాధపడుతున్న వారికి అండగా నిలిచి, అవసరమైన సమయంలో



సహాయం అందించడం మా ప్రధాన ధ్యేయం. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ శాఖలతో, ప్రజలతో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మా సంస్థ సిద్ధంగా ఉంది. అలాగే ప్రతి కుటుంబంలో జరిగే పుట్టినరోజులు, పెళ్లిరోజులు, శష్టిపూర్తి, పెద్దల పుట్టినరోజులు లేదా స్మరణోత్సవాలు వంటి సందర్భాలలో మీ పేరుతో అవసరమైన వారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుంది. వి ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించారు.

# కటుదిట్టమైన ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

### - సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

### జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం

### ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు. చిమ్మపూడి గ్రామ





పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోటపాడు, చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేగులచెలక, కోయచెలక, శివాయిగూడెం గ్రామాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశం సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్



పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడపత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.



అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు అవగాహకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, లింగనాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శనివారం "దీక్షా దివస్"

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 28(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన చారిత్రిక ఘట్టాన్ని పురస్కరించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం "దీక్షా దివస్" నిజామాబాద్ నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.దీక్షా దివస్ సభ కోసం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ముస్తాబైనట్లు ఆయన చెప్పారు.భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు.వేలాది మందితో దీక్షా దివస్ సభ జరుగుతుందని,జిల్లాలోని ప్రతి మండలం నుంచి వంద మందికి పైగా మొత్తం 5నుంచి పది వేల మంది వరకు సభకు హాజరవుతారని భావిస్తున్నట్లు జీవన్ రెడ్డి పేర్కొన్నారు.దీక్ష దివాస్ సందర్భంగా వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పిస్తామని అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసిన తరువాత అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తామన్నారు.దీక్షా దివస్ కర్త,కర్మ,క్రియ అయిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామన్నారు.ఈ సందర్భంగా అన్నదాన,రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆసుపత్రుల్లో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,బాజిరెడ్డి గోవర్ధన్,బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్,మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావులతో పాటు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమ కారులు,యువకులు తదితరులు పాల్గొంటారని జీవన్ రెడ్డి వెల్లడించారు.

# అక్షరం విలువ చాటిన అరుణ కాంతి పూలే..

## బిసి జనసేన ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి..

## ఘన నివాళులు అర్పించిన నాయకులు షాద్నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 28 : అక్షర కాంతిని నిరుపేదలకు చేరువచేసి దాని విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప అన్నారు. బీసీ జనసేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతుల కారణంగానే అణగారిన వర్గాలు అక్షరాల వైపు కదిలారని, ప్రభుత్వం కూడా ఈ చైతన్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను స్థాపించిందని పేర్కొన్నారు. ఆయన బీసీలకు ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధ్యక్షులు జక్కుల జలజ, స్రవంతి రాజ్, అరుణ గౌడ్, రాములు, జూపల్లి చంద్రశేఖర్, చందూలాల్ జమాల్పూర్, భాగ్యలక్ష్మి, గడ్డమీది రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# "మా వీరేంద్రుడు".. మహానుభావుడు

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## స్వర్గీయ తాంద్ర వీరేందర్ రెడ్డికి ఘన నివాళి

## మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 28 : ఒక సంవత్సరం గడిచింది. కానీ మీరు దూరమైనట్లు అనిపించలేదు. మీ మాటలు, మీ చిరునవ్వు ఇవన్నీ మనలోనే జీవిస్తున్నాయి. ఈ మొదటి వర్ధంతి సందర్భంగా మీ ఆత్మకు శాంతి కలగాలి." అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు



కీర్తిశేషులు తాంద్ర వీరేందర్ రెడ్డి సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని కెఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన కీర్తిశేషులు తాంద్ర వీరేందర్ రెడ్డి మొదటి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎమ్మెల్యే విశ్వ కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, గిరిజన నేత రఘునాయక్, మహిళా నేత రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి దంపతులు, శ్రీధర్ రెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. "ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన వారు లేకున్నా, వారి జ్ఞాపకాల వెలుగు మాత్రం ఇంకా అందరికీ దారి చూపిస్తూ ఉంటుందని. ఈ రోజు మీకు గౌరవంగా తలవంచి నివాళి అర్పిస్తున్నాం." అంటూ ఈమెయిల్ శంకర్ ఆయన సేవలను కీర్తించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు తాంద్ర వీరేందర్ రెడ్డి కుమారుడు తాంద్ర శ్రావణ్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాలను కలిసి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించి వారి ఆత్మ శాంతించాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రవీందర్ రెడ్డి మాణిక్యం నవీన్ కిట్టు ముబారక్ అలీఖాన్ మహేందర్, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మనపాటి ప్రదీప్ కుమార్ తదితరులు వర్ధంతి నివాళులు అర్పించారు

# ఐదో వార్డులో నామినేషన్ చేసిన మైలారం శ్రీదేవి

## స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యమని అభ్యర్థి స్పష్టం,




షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయం ప్రతినిధి నవంబర్ 28: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఐదో వార్డులో వార్డు సభ్యురాలిగా పోటీ చేయబోయే మైలారం శ్రీదేవి శుక్రవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు కుటుంబ సభ్యులు స్థానిక మహిళలు యువతతో కలిసి ఆమె నామినేషన్ వేశారు అనంతరం మాట్లాడుతూ శ్రీదేవి వార్డులో శుద్ధి నీటి సమస్య వీధిదీపాలు కాల్వల శుభ్రత వృద్ధులకు సౌకర్యాలు వంటి అంశాలు ప్రాధాన్యంగా తీసుకుని పని చేస్తాను ప్రజల ఆశీర్వాదం తోడైతే సేవలో ముందుంటా అని తెలిపారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనకై డిసెంబర్ 3న మహా ధర్నా.

## తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్. టియుడబ్ల్యూ జె.

## పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

## శేరిలింగంపల్లి లో జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా.

## ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్.



శేర్లింగంపల్లి (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 28: జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పిజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్, కార్యదర్శి షకీల్, ఈసీ సభ్యులు ప్రణయ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి వరుణ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని, ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయన్నారు.. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందని,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని.మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుందని,అందులో భాగంగా హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు.. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రిడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు.అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున వాహనాల్లో సమాచార కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మూర్తి,శ్రీనివాస్ గౌడ్, నాగేందర్ రెడ్డి,విజయ్, మల్లేష్, శంకర్,శ్రీనివాస్, షఫీ, షకిల్ నరేష్,ప్రభాకర్, శశి, ప్రణయ్ ముదిరాజ్, ప్రవీణ్, మణికంఠ,టిల్లు, బస్వరాజ్, షారఫొద్దీన్, యాసీన్, సింహాద్రి,మహేందర్, ప్రవీణ్,ఫారుక్, ఫరీద్, జయరాం, మారం శ్రీనివాస్, లక్ష్మీకాంత్, శంకర్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మణికంఠ, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల సంచలన ప్రకటన

## జనవరి 1న సామూహికంగా లొంగిపోతాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. ఈ మేరకు ఆయుధ విరమణపై ఓ తేదీని ప్రకటించింది. జనవరి 1న ఆయుధాలను విడిచి సామూహికంగా లొంగిపోతామని తెలిపారు. జనవరి 1వ తేదీన సాయుధ కాల్పులను విరమిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని వెల్లడించడం సంచలనంగా మారింది. ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో ఈ మేరకు ఒక లేఖను విడుదల చేశారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని లేఖలో పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని ఇటీవల మావోయిస్టులు కోరిన సంగతి తెలిసిందే. పరస్పర సమన్వయం , కమ్యూనికేషన్ కోసం నక్సల్ ప్రతినిధి ఓపెన్ ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేసినట్లు తెలిపారు. తమకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వం ఎదుట ఆయుధ విరమణ చేస్తామని స్పష్టం చేశారు. ఆయుధాలు వదులుకోవడం అంటే ప్రజలకు ద్రోహం చేయడం కాదని ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేర్కొన్నారు. కాగా, మావోయిస్టుల చర్యలను కట్టడి చేయడానికి కేంద్రప్రభుత్వం ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టిన విషయం తెలిసిందే. పలువురు నాయకులను లొంగిపోయేలా చేస్తోంది. లొంగిపోని వారిని ఎన్‌కౌంటర్ల పేరుతో నిర్మూలిస్తోంది. ఈ క్రమంలోనే మావోయిస్టులను కేంద్ర బలగాలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నాయి. ఇటీవల ఏపీలోని మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు కీలక నేతలు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మావోయిస్టులు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ కూడా పోలీసుల అదుపులో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మహారాష్ట్ర%-%మధ్యప్రదేశ్%-%ఛత్తీస్‌గఢ్ స్పెషల్ జోనల్ కమిటీ (ఎం ఎం సి ) పేరిట కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఈ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పంపిన ఈ లేఖలో ప్రభుత్వం పిలుపు ఇస్తే శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. 2026 జనవరి 1 నుంచి ఒక నెలపాటు హత్యాబంద్ (కిలింగ్ స్టాప్), పోరాట విరామం అమలు చేయాలని మావోయిస్టులు నిర్ణయించారు. ఈ విరామ సమయంలో ప్రభుత్వం చర్చల కోసం ముందుకు వస్తే మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

### ప్రధాన అంశాలు

మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు చర్చల కోసం ముందుకు రావాలని, దీనితో అడవి ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కార దిశగా పయనిస్తాయని వారు పేర్కొన్నారు. తాము ఇంతకుముందు 2022లో కూడా పోరాట విరామం ప్రకటించినప్పటికీ, అప్పటి ప్రభుత్వాలు స్పందించలేదని ఎం ఎం సి పేర్కొంది. ఆ తప్పిదాన్ని ఈసారి పునరావృతం చేయకుండా, ప్రభుత్వాలు నిజమైన చర్చలకు రావాలన్నారు. అడివాసీల భూమి హక్కులు, పోలీసు దాడులు, అభివృద్ధి లోపం వంటి సమస్యలపై ప్రభుత్వాలతో ఓపెన్ డిబేట్లు, చర్చలు జరగాలని కమిటీ డిమాండ్ చేసింది. ఎన్‌కౌంటర్ పేరుతో నిరపరాధులు చనిపోతున్నారని ఆరోపిస్తూ, ఈ ఘటనలు ఆగితేనే శాంతి చర్చలు సార్థకం అవుతాయని మావోయిస్టులు పేర్కొన్నారు. చర్చలు ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారికంగా ప్రకటించాలని కోరారు. డిసెంబర్ 1 నుంచి జనవరి 1, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 11 నుంచి 11.15 మధ్య సంప్రదింపులకు ఓపెన్ లైన్‌గా ఒక ఫోన్ నంబర్‌ను విడుదల చేశారు. పోరాట విరామ సమయంలో ఏ దాడులు, ప్రతిదాడులు జరగకూడదని, ఈ నిర్ణయాన్ని అందరూ గౌరవించాలని మావోయిస్టులు కోరారు.

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల రాష్ట్రపతి నిలయం సందర్శన




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి హైదరాబాద్, నవంబర్ 28, 2025.: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారం పరిధిలోని భారత రాష్ట్రపతి నిలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు ఫీల్డ్ వర్క్ లో భాగంగా సందర్శించారు. అధ్యాపకురాలు డా.షేక్ హసీనా,జూనియర్ అసిస్టెంట్ ఈ.లత ఆధ్వర్యంలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న జర్నలిజం విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్రపతి నిలయంతో పాటు సముదాయంలోని ఇతర భవనాలు, కిచెన్ టన్నెల్, ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి కళాకారుల ప్రదర్శన లు తిలకించారు., శిల్పకళ,నృత్య కళ,హస్తకళ,చిత్రకళలు, ఫోటో గ్యాలరీ, వస్తు ప్రదర్శనశాల, కేంద్ర సాహిత్య అకాడమీ పుస్తక ప్రదర్శన, ఇన్క్రెడిబుల్ ఇండియా టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన 3డి వి ఎఫ్ ఎక్స్ మూవీ, పురాతన చేదా బావి, పచ్చని గార్డెన్స్, కొబ్బరి తోటలు, హెర్బల్ ప్లాంట్స్,తో పాటు సాంప్రదాయ సంస్కృతిక కళలు మరియు 1999 నుండి 2015 వరకు రాష్ట్రపతి ఉపయోగించిన కారు,బగ్గి,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి ప్రాంతీయ ఆహార పదార్థాల స్టాల్స్ పరిశీలిఃచారు.కేంద్ర బలగాల బందోబస్తులో తెలంగాణ రాష్ట్ర పోలీస్ సహకారంతో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం గమనార్హం.సందర్శకులతో వివిధ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సందర్శించారు. నవంబర్ 28 శుక్రవారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 26 వేల మంది సందర్శకులు ఒక్క రోజులోనే సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిజం విద్యార్థులు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్.వెల్దండ నిత్యానందరావు,రిజిస్ట్రార్ డాక్టర్. కోట్ల హనుమంతరావు,హెచ్ఓడి పద్మప్రియకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# మతిస్థిమితం లేని బాలుడు పోలీసులకు దొరికాడు

## యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో

## బాలుని బంధుమిత్రులు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించగలరు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 28:గురువారం తేది. 26.11.2025 నాడు ఉదయం 08.00 గంటల సమయంలో యాచారం పోలీస్ స్టేషన్ ఏరియాలో గల తక్కళ్ళపల్లి గెట్ దగ్గర మెయిన్ రోడ్డు దగ్గర ఒక గుర్తు తెలియని మతిస్థిమితం సరిగ్గా లేని, బాబు వయస్సు 12-14 సంవత్సరాలు కలవు. అతడు తన పేరు మరియు వివరాలు చెప్పటం లేదు. తన ఒంటి పైన లైట్ బ్లూ కలర్ టీ షర్ట్, తెలుపు రంగు ప్యాంటు నిక్కేచెప్పులు కలవు. అతని యొక్క కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలియక పోవడంతో అట్టి మతి స్థిమితం లేని బాబుని సికింద్రాబాద్ లోని మేరీ హోమ్స్ ఫర్ ద డిజేబుల్ లో సేఫ్ కస్టడీ కోసం చేర్పించినాము. ఎవరికైనా అట్టి బాలునికి సంబంతితుల వివరాలు తెలిస్తే యాచారం పోలీస్ స్టేషన్ నెంబర్: 8712662657 కి తెలియ పర్చగలరు.

# తెలంగాణకు గర్వకారణం ఈ శశికళ భారతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: బోనకలు మండలం చిరునోముల ఎక్స్‌రోడ్‌కు చెందిన చాపలమడుగు శశికళ భారతి బాల్ బాడ్మింటన్ జట్టులో ఎంపికైంది. తన ఎంపికపై చాపలమడుగు శశికళ మాట్లాడుతూ "నేను 9వ తరగతి నుంచే బాల్ బ్యాడ్మింటన్ ఆడుతున్నాను. చిన్ననాటి నుండి చదువులతో పాటు క్రీడను సమన్వయం చేయడం నాకు ఒక సవాలు. కానీ నా తల్లిదండ్రులు చాపలమడుగు జగదీష్ (తండ్రి), చాపలమడుగు ఉమా (తల్లి) నిరంతర ప్రోత్సాహం, నా కోచ్ లింగయ్య అమరేశి, అలాగే మా అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ రావు బొంతు అందించిన మార్గదర్శకత వల్లనే నేను ఈ స్థాయికి చేరుకోగలిగాను అని తెలిపారు. ఇప్పటి వరకు నేను తెలంగాణ తరఫున మొత్తం 9 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ముఖ్యంగా ఒడిశా (సబ్ జూనియర్స్), కర్ణాటక (సౌత్ జోన్), తమిళనాడు (ఫెడరేషన్), నెల్లూరు (జూనియర్స్), బిహార్ (జూనియర్స్), చెన్నై (సీనియర్స్), కేరళ (సీనియర్స్), ఢిల్లీ (సీనియర్స్) వంటి జాతీయ ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొనడం నా క్రీడా ప్రగతికి ఎంతో దోహదపడింది. ఎన్నేళ్లుగా కలగన్న 'భారత్ ఇండియన్ టీం లో ఆడాలి' అనే నా కోరిక నెరవేరడం నాకు ఎంతో గర్వకారణం," అని శశికళ తెలిపారు. స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, క్రీడా సంఘాల సభ్యులు శశికళ విజయాన్ని హర్షిస్తూ "బోనకలు మండలం నుండి ఇలాంటి ప్రతిభావంతురాలు జాతీయ స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం యువతకు గొప్ప ప్రేరణ," అని అభినందనలు తెలిపారు. శశికళ విజయంతో బోనకలు మండలంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఇండియన్ టీం తరఫున ఆమె మరిన్ని విజయాలను సాదించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# దీక్షా దివస్ – తెలంగాణ గుండెల్లో మండిన సంకల్ప జ్వాల

## నవంబర్ 29న చరిత్ర సృష్టించిన క్షణం ఉద్యమపు ఆరంభపు ఒరవడి

## నేటి శుభోదయ స్పెషల్ స్టోరీ....

తెలంగాణ చరిత్రలో మలుపు తిప్పిన రోజు నవంబర్ 29. అదే రోజు కీసరగుట్ట నుంచి కే.సీ.ఆర్ 'అమరణ



దీక్ష' మొదలు పెట్టారు. తెలంగాణ కోసం ఆయన చేపట్టిన ఈ దీక్ష, కేవలం ఆందోళన కాదు ు అది సాధికార తరం కోసం పెట్టిన ప్రాణ పణం.

### దిగులుగా మారిన వివక్ష - పోరాటంగా మారిన కోపం

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా సాగిన వివక్ష, అభివృద్ధి లోటు తెలంగాణ మౌనాన్ని పోరాటంగా మార్చింది. "చాలు మరి ఇప్పుడే మన హక్కు మనకే



కావాలి" అనే అగ్నిపర్వతం ప్రజల హృదయాల్లో వెల్లువలా మారింది.

### దీక్ష మొదలైన క్షణమే ు ప్రజల హృదయాల్లో జ్వాల రగిలింది

కేవలం కొన్ని గంటల్లోనే దీక్ష తెలంగాణ భావజాలానికి





ప్రతీక అయింది. విద్యార్థులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు ఒక్కటై "జై తెలంగాణ!" అంటూ గళం విప్పారు. ఆ నినాదం దేశవ్యాప్త చర్చకు దారి తీసింది.

### చరిత్రను మార్చిన 'ఒక నిర్ణయం'

కే.సీ.ఆర్ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ నిర్ణయమే కాదు ు తెలంగాణ తరం కోసం తీసుకున్న ఆత్మగౌరవ నిర్ణయం. ఆయన ఆరోగ్యం క్షీణించినా వెనక్కి తగ్గలేదు. ఈ పోరాటం "ఆవేశం కాదు – అవసరమైంది" అని ఆయన నిరూపించారు.

### విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్రాలయ్యాయి

ఆర్ట్స్ కాలేజీలు, యూనివర్సిటీ గేట్లు తెలంగాణ పోరాట రణరంగాలయ్యాయి. విద్యార్థుల ర్యాలీలు, పెద్దల సంస్కారం, యువత ఆవేశం ు అన్నీ కలిసి తెలంగాణ కోసం ఒకే స్వరం పలికాయి.

### ఆ క్షణం నుంచి ఉద్యమం వెనక్కి తిరిగి చూడలేదు

దీక్షను అణచివేయాలన్న ప్రయత్నాలు ఉద్యమాన్ని మరింత బలపరిచాయి. ఢిల్లీ లోనూ,





దేశవ్యాప్తం గా కూడా తెలంగాణ మాట వినిపించింది. ఉద్యమ దిశ స్పష్టమైంది: "వేరే మార్గం లేదు – తెలంగాణ తప్పనిసరి!"

### తెలంగాణ ఉద్యమం - భావోద్వేగం నుంచి బలమైన రాజకీయ శక్తిగా

తెలంగాణ కోసం పోరాడిన ప్రతి వ్యక్తి ఆ రోజున ఆవేశం కాదు ు అభిమానంతో రగిలి పోయాడు. ఉద్యమం కన్నీటి నుంచి కార్చిన అగ్నిపర్వతంగా రూపుదిద్దుకుంది.

### దీక్ష దివస్ - స్వీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన రోజు

ప్రజా పోరాటానికి చరిత్ర గా మారింది. ఈ రోజును తెలంగాణ చరిత్రలో ప్రతి తరం అధ్యయనం చేయాలి. ఎందుకంటే అదే రోజు తెలంగాణ తల ఎత్తుకుని నిలబడింది.





### తెలంగాణ కల - నిజమయ్యే దారిని ఆ రోజు చూపించింది

ఈ దీక్ష వల్లనే తెలంగాణ ఆవిర్భావానికి మార్గం సుగమమైంది. ఆ రోజు ప్రజల సంకల్పం, రాజకీయాల్లో నిర్ణయంగా మారింది. చరిత్ర చెప్పిన మాట: "సంకల్పమే అయినా చాలు ు అది చట్టమవుతుంది."

### తెలంగాణ ఆ రోజు తెలంగాణ ఒక కల కాదు, భవిష్యత్ అయ్యింది

కే.సీ.ఆర్ దీక్ష తెలంగాణ చరిత్రలో శాసనానికి శ్రీకారం చుట్టింది. ఆయన స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం ఈ రోజు:

**"తెలంగాణ ు అడగడం కాదు, సాధించాల్సిన హక్కు".**

### ముగింపు:

నవంబర్ 29 ు చతుర్థ వాంఛ కాదు.
ఇది తెలంగాణ ఆత్మ గర్జించిన రోజు.
ఇది తెలంగాణ తల వంచకుండా నిలిచిన రోజు.
ఇది తెలంగాణ తన గొంతును ప్రపంచానికి వినిపించిన రోజు.
అందుకే ఈ రోజు చరిత్ర కాదు ు స్ఫూర్తి!

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620